


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వైసీపీ నేతలకు సింగయ్య కులం ఇప్పుడు గుర్తొచ్చిందా?

- ఆయనను చంపిన పాపం జగన్‌ది కాదా
- మంత్రి డా. డోలా మండిపాటు

9

## చంద్రబాబు వ్యాఖ్యలపై వైసీపీ విష ప్రచారం

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

10

## స్వచ్ఛ సంకల్పం..

# స్వర్ణాంధ్ర పీ-4



- సీఎం సారథ్యంలో ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ భేటీ
- సరైన సమయంలో సాయం... నిరంతర మార్గనిర్దేశనం
- పేదరికంపై సాగించే యుద్ధంతో చరిత్ర సృష్టిద్దాం..
- ప్రజల్లో మంచి పేరుకు పీ-4 అద్భుతమైన వేదిక
- బంగారు కుటుంబాలకు సంక్షేమ కోతలు ఉండవు
- పీ-4 ఉద్దేశాలపై ప్రతి ఒక్కరికీ స్పష్టతనివ్వాలి
- విస్తృత ప్రచారానికి సీఎం చంద్రబాబు మార్గనిర్దేశనం
- పీ-4 అమలుకు రెండు కమిటీలు, రెండు ఛాప్టర్ల ఏర్పాటు
- ఫౌండేషన్ లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి
- పీ-4 అమలులో బాపట్ల జిల్లాదే అగ్రస్థానం
- వర్చువల్‌గా హాజరైన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు

*నిరుపేదరహిత రాష్ట్రావిర్భావ సంకల్పంతో -స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ తొలి అడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో శుక్రవారం పీ-4 ఫౌండేషన్ తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. పేదరికంపై సాగించే యుద్ధంతో చరిత్ర సృష్టించాలన్న సంకల్పంతో సాగిన సమావేశంలో.. పీ-4 విధానానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అసాధారణ లక్ష్యాలు నిర్దేశించుకున్నారు. పీ-4అమలుకు రెండు కమిటీలు, రెండు ఛాప్టర్ల ఏర్పాటును నిర్దేశించిన సీఎం చంద్రబాబు.. పీ-4కు బ్రాండ్ ఇమేజ్‌ను ఇవ్వదగ్గ లోగోను సైతం తొలి సర్వసభ్య సమావేశంలో ఖరారు చేశారు. సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపే స్వర్ణ ప్రణాళికగా.. పీ-4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు.*

- వివరాలు 2 లో..



## ఆగస్టుకల్లా కొత్త పాసుపుస్తకాలు

- పేదలకు ఇళ్ల స్థలాలపై మూడు శాఖల మంత్రులతో సబ్ కమిటీ
- అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్
- 2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
- భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
- ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- ఏ శాఖకు ఆ అధికారులే ప్రోటోకాల్‌లో వెళ్లేలా ఆదేశాలు
- రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

*మెజారిటీ రెవిన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రెవిన్యూలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారంతోనే ప్రభుత్వానికి మంచి పేరొస్తుందని ఉద్ఘోదించారు. వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలనీ నిర్ణయిస్తూ... రూ.10 లక్షల విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్ పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్టు చెప్పారు. రూ.10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవచ్చన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.*

- వివరాలు 3 లో..

# సెప్టెంబర్ 1కి నైపుణ్యం పోర్టల్



- అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశం
- ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం
- మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు
- నైపుణ్యాభివృద్ధి విభాగంపై మంత్రి లోకేష్ సమీక్ష
- మంత్రి లోకేష్ కృషితో ఐటీఐల అభివృద్ధికి కేంద్రం రూ.600 కోట్లు కేటాయింపు

4



## అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

- యువతకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పలువురు నేతలు

6

### బ్రాహ్మణులకు ఎవరు మేలు చేశారో

## చర్చకు వచ్చే దమ్ముందా?



- వైసీపీ నేతలకు టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ సవాల్
- ఐదేళ్ల పాలనలో ఆలయాలకు, బ్రాహ్మణులకు చేసిందేమీ లేదు
- కూటమి పాలనలో మేలు జరుగుతుంటే ఓర్వలేక విషప్రచారం

11

### సమర్థవంతంగా

## యూడైస్ ఎన్‌రోల్‌మెంట్

- టెన్త్ తర్వాత విద్యార్థులు ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు
- ఆగస్ట్ 7 నుంచి 'అక్షర ఆంధ్ర' ప్రారంభం
- ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

6

## పండుగ వాతావరణంలో మెగా పీటీఎం

- అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్
- డిగ్రీలో విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక విధానం
- రాష్ట్రంలో కొత్త వర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు
- గిరిజన ప్రాంతాల్లో నూతన స్కూలు భవనాల నిర్మాణానికి చర్యలు
- ఉన్నత విద్య, పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

5



## నీచ రాజకీయాలు జగన్ రెడ్డి నైజం

- చంద్రబాబు, లోకేష్‌పై సింగయ్య భార్యతో తప్పుడు ప్రచారం
- లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు ధ్వజం

8



సచివాలయంలో శుక్రవారం పీ-4పై సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సమీక్షలో పాల్గొన్న సీఎస్ విజయానంద్, అధికారులు. జూమ్ ద్వారా హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు.

# స్వచ్ఛ సంకల్పం..

# స్వర్ణాంధ్ర పీ-4

- సీఎం సారథ్యంలో ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ భేటీ
- సరైన సమయంలో సాయం... నిరంతర మార్గనిర్దేశనం
- పేదరికంపై సాగించే యుద్ధంతో చరిత్ర సృష్టిద్దాం..
- ప్రజల్లో మంచి పేరుకు పీ-4 అద్భుతమైన వేదిక
- బంగారు కుటుంబాలకు సంక్షేమ కోతలు ఉండవు
- పీ-4 ఉద్దేశాలపై ప్రతి ఒక్కరికీ స్పష్టతనివ్వాలి
- విస్తృత ప్రచారానికి సీఎం చంద్రబాబు మార్గనిర్దేశనం
- పీ-4 అమలుకు రెండు కమిటీలు, రెండు ఛాప్టర్ల ఏర్పాటు
- ఫౌండేషన్ లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి
- పీ-4 అమలులో బాపట్ల జిల్లాదే అగ్రస్థానం
- వర్చువల్‌గా హాజరైన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో ఎగ్జిక్యూటీవ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పీ-4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్‌ఛార్జి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

## పీ-4 స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

"పేదల బతుకుల్లో వెలుగు నింపేలా పీ-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ-4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికులమధ్య అంతరాలు తగ్గించేలా పీ-4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపునిస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ-4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15నాటికి 15లక్షల బంగారు కుటుంబాలను, లక్షమంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ-4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులుండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటివారి సాయాన్ని పీ-4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్‌ఆర్‌ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ-4 వేదిక మీదకు తీసుకురావాలి" అని ముఖ్యమంత్రి విశీదీకరించారు.

## సంకల్పం తీసుకుందాం...
## పేదరికంలేని సమాజం స్థాపిద్దాం..

పేదరికంలేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పని చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029నాటికి పేదరికాన్ని రూపుమాపాలి. ఇలా చేయాలంటే మామూలు విషయం కాదు. పేదరికంపై యుద్ధం చేయాలి. అప్పుడే చరిత్ర సృష్టించగలం. దీనికి సంకల్పం తీసుకోవాలి. సంకల్పం తీసుకుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు. మారుతున్న పరిణామాలను గమనించాలి. ఒకప్పుడు పీపీపీ మోడల్ అన్నాం. ఇప్పుడు వీజీఎఫ్ అనే కొత్త విధానం వచ్చింది. వీటిని అందిపుచ్చుకుంటే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా గతంలో జన్మభూమి ద్వారా సమాజానికి సేవ చేయాలనే విధానాన్ని అందిపుచ్చుకున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో పెద్దఎత్తున ఆస్తులను సృష్టించుకున్నాం. ఇప్పుడు పీ-4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ.. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన టాప్ 10 శాతంమంది.. అట్టడుగున పేదరికంలోవున్న 20శాతం మందితో అనుసంధానం చేసే విధానమిది. సమాజంలోని వనరులను ఉపయోగించి పైకి ఎదిగిన వారు.. ఇప్పుడు గివ్ బ్యాక్ పాలసీపై ఫోకస్ పెడుతున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, వేదాంత, జీఎమ్మార్‌వంటి సంస్థలే దీనికి ఉదాహరణ" అని చంద్రబాబు వివరించారు.

## సంక్షేమానికి అదనంగా పీ-4

"బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోత ఉండదు. ఈ విషయాన్ని గతంలోనే చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను. సంక్షేమ పథకాలకు.. పీ-4కు లింకు ఉండదని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే.. బంగారు కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతుంది. సంక్షేమం అందిస్తే పేదరికం పోదు. ఇలా అయితే.. 75 ఏళ్లుగా ఎంతో ఖర్చు పెడుతున్నాం. కానీ పేదరికం తొలగిపోవడం లేదు. పేదల ఆర్థిక ఎదుగుదలకు సరైన సమయంలో సరైన గైడెన్స్ అవసరం. చాలామంది చిన్న కుటుంబాలనుంచి వచ్చిన వాళ్లే.. వారివారి రంగాల్లో రాణించారు. పేదలకు ఓ గైడింగ్ ఫోర్స్ ఉండేందుకే పీ-4 విధానాన్ని అమలు చేస్తున్నాం. బంగారు కుటుంబాల్లోని యువత, విద్యార్థుల కెరీర్‌ను సెటిల్ చేసేలా మార్గదర్శులు చూడాలి. ఎన్నో ఆలోచనలున్నా.. పేదరికం కారణంగా చాలామంది ఏం చేయలేకపోతున్నారు. బంగారు కుటుంబాల్లోని వ్యక్తుల ఆశలు.. ఆశయాలకు ఆలంబనగా మార్గదర్శులు నిలవాలి. ప్రభుత్వం ఇచ్చే దానికి అదనంగా మార్గదర్శకులు సహకరించాలి. ప్రజలే ఆస్తిగా పరిగణించాలి. మార్గదర్శుల ఎంపిక కోసం.. పేదలకు సాయం చేయాలని కోరుతూ నేను చాలామందితో మాట్లాడాను. చాలామంది మోటివేట్ అవుతున్నారు. పేదలకు సాయం చేసేందుకు చాలామంది ముందుకు వస్తున్నారు" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ప్రజల్లోకి వెళ్లడానికి...
## మంచి పేరు తెచ్చుకోవడానికి వేదిక పీ-4

"మంచి పేరు తెచ్చుకుంటే కిక్ వస్తుంది. మంచి పేరు కోసం పేదలకు సేవ చేసే వారున్నారు. ఆర్థికంగా సాయం చేసే వారున్నారు. వీళ్లని గుర్తించాలి. అలాగే ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి ప్రజా ప్రతినిధులకూ పీ-4 అద్భుతమైన వేదిక. ప్రతి నియోజకవర్గంలోనూ 6-10 వేల పేద కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఎంపిక కానున్నాయి. ఎమ్మెల్యేలకు ఇంతకు మించిన పెద్ద అవకాశం ఉండదు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. నమ్ముకున్న నియోజకవర్గానికి న్యాయం చేయడానికి ఈ స్కీంను వినియోగించుకోవచ్చు. పీ-4 అమలు విషయంలో అందరి మధ్య పోటీ రావాలి. ఎమ్మెల్యేల మధ్య పోటీ.. అధికారుల మధ్య పోటీ ఉంటుంది. స్థానికంగా ఏయే నియోజకవర్గాల్లో పరిశ్రమలుంటే.. వారు ఆయా నియోజకవర్గాల్లోని బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకునే విధానాన్ని అమలు చేస్తాం. ఇక పరిశ్రమలు లేని నియోజకవర్గాలు.. ధనవంతులు పెద్దగా ఉండని ఏజెన్సీ ఏరియాల్లోని బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అటాచ్ చేసే అంశంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. సమాజం కోసం అందర్నీ భాగస్వాములను చేయాలి. ఇక అధికారులు కూడా బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలి. రియల్ టైమ్ నుంచి డేటాను తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఉంటుంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పీ-4 లోగోకు ఆమోదం

పీ-4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన ఆరు రకాల లోగోలను అధికారులు సీఎం ముందుంచారు. అందరి అభిప్రాయం తీసుకున్న అనంతరం పీ-4 లోగోను సీఎం ఆమోదించారు. పీ-4 లోగో కూడా ఫైనల్ చేశాం కాబట్టి.. దీన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీ-4 విధానం పైనా.. దీనివల్ల కలిగే లాభాల పైనా.. పీ-4 ద్వారా లబ్దిపొందిన వారి కేస్ స్టడీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే పేదలకు సేవలందించడానికి ముందుకు వచ్చిన మార్గదర్శులకు సముచిత రీతిలో గౌరవం ఇవ్వాలని సీఎం చెప్పారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా అగ్రభాగంలో ఉందని.. దీనికి కృషి చేసిన ఆ జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టరుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. పీ-4 విధానం ద్వారా ముఖ్యమంత్రి అద్భుత కార్యక్రమాన్ని చేపడుతున్నారని.. దీనికి తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యేలు చెప్పారు. అలాగే పీ-4 విధానం అమలు విషయంలో ఉన్న కొన్ని సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. సమావేశంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఆగస్టుకల్లా కొత్త పాసుపుస్తకాలు



సచివాలంలో శుక్రవారం రెవిన్యూ శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు. సమీక్షకు హాజరైన మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆ శాఖ అధికారులు.

- పేదలకు ఇళ్ల స్థలాలపై మూడు శాఖల మంత్రులతో సబ్ కమిటీ
- అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్
- 2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
- భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
- ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- ఏ శాఖకు ఆ అధికారులే ప్రోటోకాల్‌లో వెళ్లేలా ఆదేశాలు
- రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి. శాఖ పరిధిలోని ప్రతి అంశాన్నీ ఆ దృక్కోణంలోనే చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రెవెన్యూ శాఖలోని ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపిస్తే.. ప్రభుత్వానికీ మంచి పేరొస్తుందన్నారు. గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన చేకూర్చాలన్నారు. ఈ విషయంలో గ్రామస్థాయి ఉద్యోగినుంచి రాష్ట్రస్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని ఆదేశించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖను సీఎం చంద్రబాబు రెండు గంటలపాటు సుదీర్ఘంగా సమీక్షించారు. భూసమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతోపాటు వివిధ అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షలమందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందచేశాం. మిగిలిన వారికీ వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్‌గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్‌లో స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ.137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు

"జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో... ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయపరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేనివాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికీ ఇల్లు అనే లక్ష్యాన్ని నెరవేర్చాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది దరఖాస్తు చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టోలో చెప్పినట్టు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూమిని సేకరించి ఇద్దాం. అర్బన్‌లో టిడ్కో ఇళ్లు ఇస్తాం. రూరల్‌లో మూడు సెంట్లతో స్థలాలు ఇద్దాం. దీనిపై రెవెన్యూ, హౌసింగ్, మునిసిపల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజలనుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవెన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్‌లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే... వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం. అధికారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయపరమైన చిక్కులున్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వం అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీహోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈనెల 9న మరోమారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది' అని అధికారులు వివరించారు. జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సీఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీహోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

## సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వాధినేత జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తైన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టునాటికి అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలన్నారు. ప్రతి పట్టాదారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్‌తో పాటు.... ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూయజమాని తమ భూమి వివరాలు వ్యక్తిగతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. 'ఆధార్ కార్డుతో సమగ్ర భూవివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదేవిధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి.. అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టునాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారంపై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్‌లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్‌లో 56 సర్వీసులున్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షలమంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా? లేదా? అనేది కూడా చూడాలి. వారసత్వంగా వచ్చే భూములును పంచుకునే విషయంలో రూ.100 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఆ భూమి విలువ రూ.10 లక్షల విలువైన ల్యాండ్ అయితే రూ. 100... ఆ పైన విలువైన ల్యాండ్ అయితే రూ.1000 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ, వార్డు సిబ్బందికి అవసరమైన అధికారాలు ఇవ్వాలి. అలాగే రీసర్వే 2.0కు ఆర్థిక సమస్య రాకుండా చూడండి. కేంద్రం ఇచ్చే నిధులను రీ సర్వేకే ఇవ్వండి. డిసెంబర్ 2027 రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రీ సర్వే 100శాతం పూర్తి చేయాలి. రీ సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సర్వేయర్లను యథావిధిగా కొనసాగించాలి. ప్రతి మూడు నెలలకు దీనిపై సమీక్ష చేస్తాము. అదేవిధంగా నాలా చట్టం రద్దుకు అవసరమైన కసరత్తు పూర్తిచేసి క్యాబినెట్ ముందుకు తీసుకురావాలి" అని సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## రెవెన్యూ వాళ్లకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు

రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని.. దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తిస్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఏడీ తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలన్నారు. దీనికోసం జిల్లాస్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వాళ్ల శాఖ అధికారులు వెళ్తే సరిపోతుందని సీఎం అన్నారు. అలాగే డిప్యూటీ కలెక్టర్ పోస్టు అనేది పనిష్మెంట్ పోస్టు కాదని.... వాళ్లకు అవసరమైన సదుపాయాలు కల్పించి వారితో పనిచేయించుకోవాలని సీఎం సూచించారు.

## భూవివరాలు కనిపించేలా పోర్టల్

రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి సమీక్షలో అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్‌ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్‌గా చూడవచ్చు. పోర్టల్‌లో సదరు ల్యాండ్‌ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు. ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా, కొనాలన్నా కూడా పక్కాగా ఆ ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్‌ను సమగ్రంగా తీసుకురావాలని సీఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులను ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందన్న సీఎం.... ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తిస్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్యప్రసాద్, సిసిఎల్ జి జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహనీయులే మనకు స్ఫూర్తి

## నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు



*అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.*

అమరావతి (చైతన్య రథం): భారత స్వాతంత్ర్య సాధనకు ప్రాణాలు ఎదురొడ్డిన మహనీయుడు అల్లూరి దేశభక్తి సదా మనకు స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి అల్లూరి. భారత స్వాతంత్ర్యోద్యమాన్ని విప్లవంవైపు నడిపించే స్ఫూర్తిని అందించిన తెలుగు వీరుడు సీతారామరాజు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఆ వీరుని దేశభక్తిని, ప్రజా పోరాటాన్ని స్మరించుకుందాం. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేద్దాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### స్ఫూర్తిదాయక బోధకుడు వివేకానంద




జీవితంలో ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతైనా సాధించగలమన్న విషయాన్ని వివేకాంద చరిత్ర మనకు అనుక్షణం గుర్తు చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సాధకుడు వివేకానంద వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'కేవలం మూడు పదుల జీవిత కాలంలోనే భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక విశిష్టతను విశ్వవ్యాప్తం చేసిన అద్వితీయ కార్యశూరుడు వివేకానందుడు. యువతలో చైతన్యాన్ని తట్టిలేపే స్ఫూర్తిదాయక బోధనలను అందించిన స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళి' అని పేర్కొన్నారు.

### ఆత్మగౌరవ ప్రతీక.. పింగళి



దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థ సేవలందించిన మహనీయులను సదా స్మరించుకోవడం దేశ పౌరులుగా మన బాధ్యత అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎక్స్‌వేదికపై పోస్టుపెడుతూ 'దేశ ఆత్మగౌరవ ప్రతీకఅయిన జాతీయ పతాకాన్ని రూపొందించిన గొప్ప దేశభక్తుడు, జియాలజిస్ట్, రచయిత పింగళి వెంకయ్య. ఆ మహ నీయుని వర్ధంతి సందర్భంగా ఆయన నిస్వార్థ దేశ సేవను స్మరించుకుందాం' అంటూ సీఎం చంద్రబాబు నివాళి ప్రకటించారు.


### ఆదర్శవాది రోశయ్య



'ఆదర్శవంతమైన, నిజాయితీగల రాజకీయాలకు ప్రతీక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కె రోశయ్య అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రోశయ్య జయంతి సందర్భంగా ఆయననివాళి అర్పిస్తూ ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. 'రోశయ్య క్రమశిక్షణ, వాగ్దాటి నన్నెంతగానో ఆకట్టుకునేవి. నేటితరం నేతలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటున్నా. రోశయ్య జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ.. ఆయనతో నాకున్న సాన్నిహిత్యాన్ని స్మరించుకుంటున్నాను' అని సీఎం చంద్రబాబు ఆ పోస్టులో పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 1కి నైపుణ్యం పోర్టల్

- అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశం
- ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం
- మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు
- నైపుణ్యాభివృద్ధి విభాగంపై మంత్రి లోకేష్ సమీక్ష
- మంత్రి లోకేష్ కృషితో ఐటీఐల అభివృద్ధికి కేంద్రం రూ.600 కోట్లు కేటాయింపు



ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్‌ఫామ్ నైపుణ్యం పోర్టల్‌ను సెప్టెంబర్‌లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. 90 రోజులపాటు ఈ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ మేరకు సెప్టెంబర్ 1 నాటికి నైపుణ్యం పోర్టల్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నైపుణ్యం పోర్టల్‌ను తీర్చిదిద్దుతున్నట్లు ఈసందర్భంగా అధికారులు వివరించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా పోర్టల్‌ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే స్కిల్ అసెస్‌మెంట్, కంపెనీల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల అవకాశాలను యువతకు తెలియజేసి తగిన నైపుణ్యాన్ని పెంపొందించివారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర సమాచార సేకరణకు వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధికల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. కాగా రాష్ట్రాన్ని క్లస్టర్ల వారీగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అంశంపై మంత్రికి అధికారులు వివరించారు.

### మంత్రి లోకేష్ కృషితో..

ఇటీవల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు కేటాయించినట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి లోకేష్ కృషితోనే ఇది సాధ్యమయిందన్నారు. ఓమ్ క్యాప్ విభాగంపైనా సమావేశంలో చర్చించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయాదేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్‌కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్‌గుప్తా,ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు,తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో మెగా పీటీఎం

- అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్
- డిగ్రీలో విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక విధానం
- రాష్ట్రంలో కొత్త వర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు
- గిరిజన ప్రాంతాల్లో నూతన స్కూలు భవనాల నిర్మాణానికి చర్యలు
- ఉన్నత విద్య, పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర్వవ్యాప్తంగా ఈ నెల 10వ తేదీన ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం)కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యాశాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులందరినీ మెగా పీటీఎంలో భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేసి, మొక్కల పెంపకంపై విద్యార్థులను చైతన్యపర్చి, వాటిని నాటి పరిరక్షించేలా ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్‌పోర్టు అందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు, భవిత సెంటర్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. అగస్త్య ఫౌండేషన్ భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 5 అధునాతన రీజనల్ సైన్స్ సెంటర్లను విద్యార్థులకు ఉపకరించేలా హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో నిర్వహించాలన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, ఒకేషనల్ విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### విద్యాప్రమాణాల మెరుగుదలకు కృషిచేయండి

గిరిజన ప్రాంతాల్లోని మారుమూల స్కూళ్లకు మొబైల్ నెట్ వర్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు స్కూళ్లకు చేరుకునే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి, అవసరమైన చోట నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వతరగతి వరకు అడ్మిషన్ల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కేంద్రం విడుదల చేసిన పరాక్ రాష్టీయ సర్వేక్షన్ -2024 (నాస్)లోని అంశాలను పరిశీలించి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలన్నారు వైసీపీకి చెందిన వారు 32 కేసులు వేసినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా మెగా డీఎస్సీని నిర్వహించిన తీరుపై మంత్రి సమీక్షించారు. ఆగస్టు నాటికి ఎంపికైన టీచర్లకు నియామక ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైస్కూలు ప్లస్ స్కూళ్లలో అధ్యాపకుల నియామకంపై చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

### డిగ్రీ సబ్జెక్టుల ఎంపికపై విద్యార్థులకు భారం తగ్గేలా చర్యలు

ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... డిగ్రీ విద్యార్థుల సబ్జెక్టుల ఎంపికకు సంబంధించి ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలు, దేశంలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల క్రెడిట్ ఫ్రేమ్ వర్క్‌ను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విద్యార్థులపై భారం తగ్గేవిధంగా యూజీసీ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. డిగ్రీ అడ్మిషన్లపై మంత్రి సమీక్షిస్తూ... విద్యార్థులతోపాటు కళాశాలలకు కూడా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. కళాశాలల్లో సీట్లు భర్తీచేసే సందర్భంలో విద్యార్థుల అంగీకారాన్ని ఆధార్ అథెంటికేషన్‌తో అనుసంధానించాలని సూచిం చారు. నిర్ణీత కటాఫ్ తేదీ తర్వాత ప్రతిభ ఆధారంగా కన్వీనర్ కోటా సీట్లు కేటాయించాలని అన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.

### ఆర్‌జేయూకేటీల్లో కంప్యూటర్ ల్యాబ్‌లకు చర్యలు

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలను ఒకే గొడుగు కిందకు తెచ్చే యూనిఫైడ్ యాక్ట్, ప్రైవేట్ యూనివర్సిటీల్లో జాయింట్ సర్టిఫికేషన్ విధివిధానాలపై చర్చించారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం అన్ని సెట్లను పూర్తిచేసి, సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేయాలని అన్నారు. ఆర్‌జేయూకేటీల్లో అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో నూతన యూనివర్సిటీల పురోగతిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో వర్సిటీల ఏర్పాటుకు ముందుకువచ్చిన యాజమాన్యాలతో మాట్లాడాలని, యూనివర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ్ భరత్ గుప్త, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

---

## పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం: మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్థంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఆయన విభిన్న రంగాల్లో తనదైన ప్రతిభ చూపారని కొనియాడారు. భారతజాతికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని పిలుపు ఇచ్చారు.

## అల్లూరి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

**- మంత్రి లోకేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటీష్‌వారికి సింహస్వప్నంగా నిలిచిన గొప్ప పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘననివాళులు అర్పిస్తున్నానన్నారు. మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది.. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరం పునరంకితం అవుదామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఏడేళ్ల తరువాత విజయవంతంగా మెగా డీఎస్సీ

- కోర్టు కేసులతో అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర
- అడ్డంకులు దాటుకుని పారదర్శకంగా పరీక్షల నిర్వహణ
- అధికారులకు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత అన్ని అడ్డంకులు దాటుకొని మెగా డీఎస్సీని 23రోజుల్లో సజావుగా నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు.


ఈ డీఎస్సీ ద్వారా 16,347 మంది ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్నామన్నారు. మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు.



ఇప్పటికే డీఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల చేశామని, దీనిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత సమయంలోగా అభ్యర్థులు వాటిని తెలియజేయవచ్చునన్నారు. వాటిని పరిశీలించాక తుది 'కీ' విడుదల చేస్తామన్నారు. కోర్టు కేసులతో డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర చేసిందని మండిపడ్డారు. కోర్టులో 31కేసులు వేసినప్పటికీ.. పరీక్షలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ, స్పోర్ట్స్ కోటావంటి నిబంధనలు పాటించామని తెలిపారు. పరీక్షల కోసం 3.36లక్షల మంది అభ్యర్థులు 5.77లక్షల దరఖాస్తులు సమర్పించారని, 92.9శాతం మంది పరీక్ష లకు హాజరయ్యారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## యువతకు స్ఫూర్తిప్రదాత వివేకానంద


**- మంత్రి లోకేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): దేశప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తన ప్రసంగాలతో యువతకు దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు. యువతకు వివేకానంద స్ఫూర్తిప్రదాతగా నిలిచారని కొనియాడారు. సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకా అన్నారు. అవధులు లేని త్యాగం, అచంచల కృషి, అంతులేని ప్రేమ, అజరామరమైన సాహసం ఆయన సొంతమని మంత్రి లోకేష్ అన్నారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- మంత్రి లోకేష్**



అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పలు కీలకమైన శాఖలు నిర్వహించిన రోశయ్య ఆయా శాఖలలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. రోశయ్య జయంతి సందర్భంగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు.

# సమర్ధవంతంగా యూడైస్ ఎన్‌రోల్‌మెంట్

- టెన్త్ తర్వాత విద్యార్థులు ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు
- ఆగస్ట్ 7 నుంచి 'అక్షర ఆంధ్ర' ప్రారంభం
- ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

ఉండవల్లి (చైతన్యరథం): ఇంటర్ విద్యలో యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ఎన్‌రోల్‌మెంట్‌ను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లి నివాసంలో అధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా మంత్రికి అధికారులు వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. పదో తరగతి పూర్తైన విద్యార్థులు ఇంటర్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విద్యార్థి కూడా ఇంట్లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఎక్కడ ప్రవేశం పొందారో ట్రాక్ చేయాలని, పాఠశాల విద్యతోనూ సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా లాంగ్వేజ్ సబ్జెక్ట్ మార్కులు.. మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కాగా రాష్ట్రంలో నిరక్షరాస్యులకు అక్షర ఆంధ్ర (ప్రాజెక్ట్ అ ఆ) కార్యక్రమం ఆగస్ట్ 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూడా లేని మాకు 33 ఎకరాలున్నట్లు తప్పుడు మ్యాపింగ్



- దీంతో తల్లికి వందనం నగదు కూడా జమ కాలేదు
- న్యాయం చేయాలని మహిళ విన్నపం
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి వివిధ సమస్యలతో వచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అమరావతి (చైతన్యరథం): ఉండేందుకు ఇల్లు కూడా లేని తమకు గతంలో జరిగిన తప్పుడు మ్యాపింగ్ వల్ల తమ పేరుమీద పొలం లేకపోయినా 33 ఎకరాలు ఉన్నట్లు చూపిస్తోందని, దాంతో తల్లికి వందనం నగదు జమ కాలేదని ఓ మహిళ మొర పెట్టుకున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన ఎన్టీఆర్ జిల్లా బాపులపాడు మండలం ఓగిరాల గ్రామానికి చెందిన సాధరబోయిన నాగలక్ష్మి ఈ మేరకు అర్జీ ఇచ్చి తమ సమస్య విన్నవించుకున్నారు. దయచేసి తమ సమస్యను పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. అర్జీ స్వీకరించిన పల్లా వెంటనే అధికారులకు ఫోన్ చేసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పలు సమస్యలపై తరలివచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించిన పల్లా వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ఎటపాక మండలంలోని ముమ్మిడివరం, చలెంపాలెం గ్రామాలు పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే మొత్తంగా నీట మునిగే ప్రమాదముందని.. భూ సేకరణకోసం గతంలో నోటిఫికేషన్ ఇచ్చి మళ్లీ పట్టించుకోలేదని.. దయచేసి సర్వే నిర్వహించి తమకు పరిహారం ఇప్పించాలని ఆయా గ్రామస్థులు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

నంద్యాల జిల్లా ప్యాపిలిమండలానికి చెందిన బి. చిన్నమద్దయ్య అర్జీఇచ్చి అభ్యర్థిస్తూ.. తన భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కేలా సాయం చేయాలని, అధికారుల వద్దకు వెళితే పట్టించుకోవడంలేదని వాపోయారు.

వీటితో పాటు పలువురు రేషన్ కార్డు సమస్యలు, పింఛన్ సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు మరికొందరు ఉద్యోగాలకోసం రెజ్యూమ్ లు ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులు తమకు పదవులు ఇచ్చి అవకాశం కల్పించాలని అభ్యర్థనలు అందించారు.

# ఏడాది పాలనలోనే ఎంతో అభివృద్ధి



- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం
- ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలనూ వంచించిన జగన్
- 11 సీట్లు వచ్చినా మారని తీరు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

పొన్నలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం పైడిరెడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి డా. స్వామి మాట్లాడుతూ..... రాష్ట్రంలో జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసిందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాలు కూటమి ప్రభుత్వ పాలన స్వర్ణ యుగాన్ని తలపించనుందని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను వంచన చేసి విధ్వంసం, వినాశనం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి రాష్ట్రంలో ఉన్న సహజ వనరులన్నిటినీ వైసీపీ నాయకులు లూటీ చేశారని దుయ్యబట్టారు. జగన్ సాగించిన విధ్వంసకర పాలన ఫలితంగానే రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చి పక్కన కూర్చో పెట్టారన్నారు. అయినా జగన్ వ్యవహార శైలిలో మార్పు రాలేదని మంత్రి డా.డోలా ఎద్దేవా చేశారు.

# అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

- యువతకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పలువురు నేతలు





అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అల్లూరి చిత్రపటానికి పలువురు నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పిలుపు ఇచ్చారు. స్వాతంత్ర సమరయోధులను ఎప్పుడూ మనం స్మరించుకోవాలి. నేటి స్వేచ్ఛ వారి త్యాగఫలేమనన్నది గుర్తుపెట్టుకోవాలి. వారు కలలుగన్న సమ సమాజ స్థాపనకు మనం కృషి చేయాలి. పోరాటంతో వచ్చిన స్వతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు భవిష్యత్ తరాలకు తెలియజేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అనునిత్యం ఇటివంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నారు. ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తున్నారు. పేదలకు సంక్షేమాన్ని అందించేందుకు పనిచేస్తున్నారు. నేడు కూటమి పాలనలో మన్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులే దీనికి నిదర్శనమని పల్లా పేర్కొన్నారు.

**అల్లూరి అందరికీ ఆదర్శం: వర్ల రామయ్య**

పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ భారతీయులను బానిసలుగా చూస్తున్న బ్రిటీష్ మూకలకు ముచ్చెమటలు పట్టించి..భారత ప్రజలకు స్వేచ్ఛావాయులను అందించేందుకు పోరాడి అమరుడైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మనందరికీ ఎంతో ఆదర్శం అన్నారు. ఇటువంటి పోరాట వీరుల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా మనగలుగుతున్నాం. ప్రతి ఒక్కరు అల్లూరిని ఆదర్శంగా తీసుకొని మంచి సమాజం కోసం ముందుకు నడవాలి. సమాజంలో అసమానతలను రూపుమాపాలి. కుల మతాలకు అతీతంగా అభివృద్ధి వైపు నడవాలి. దేశం కోసం వారు కన్న కలలను నిజం చేయాలి. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ.. భావితరాల భవిష్యత్‌కు మంచిబాటలు వేయాలని వర్ల రామయ్య ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, చైర్ పర్సన్ సజ్జా హేమలత, పార్టీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, పర్చూరి కృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఎమ్ సత్యవాణి, తదితర నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి

- **అందుకోసం జీఎస్టీ డేటా లైవ్ యాక్సెస్ ఇవ్వండి**
- **జీఎస్టీపై మంత్రుల కమిటీ సమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల సూచన**

అనంతపురం (చైతన్యరథం): పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి అన్ని రాష్ట్రాల ఇంట్రా స్టేట్, ఇంటర్ స్టేట్ స్థాయిలోని జీఎస్టీ డేటా సమాచారం లైవ్‌గా యాక్సెస్ ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటయిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది. గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి, ఉత్తమ విధానాల అమలుకు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం అందుబాటులో ఉండేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో చర్యలు తీసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న డేటా అనలిటిక్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఈ సమావేశంలో ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ పన్ను చెల్లింపులపై, జీఎస్టీ పన్ను ఎగవేత దారుల గుర్తింపు, వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, మరింత మెరుగ్గా జీఎస్టీ వసూళ్ల, పన్ను లీకేజీలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు, తదితర అంశాలపై చర్చించారు. వే బిల్లులు, వాహన్, ఫాస్టాగ్, తదితర అంశాలపైనా చర్చించారు. డేటా అనలిటిక్స్ ద్వారా జీఎస్టీ డేటాను అనాలిసిస్ చేయడం ద్వారా తీసుకోవలసిన చర్యలపై కూలంకషంగా చర్చించారు. పంజాబ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర,తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తమ రాష్ట్రాల్లో జీఎస్టీ వసూలుకు, పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.



జీఎస్టీ రెవెన్యూ అనలిటిక్స్‌పై మంత్రుల బృందం సమావేశం ఫలవంతమైనదని, వచ్చే సమావేశంలో మరింత విస్తృతంగా పురోగతితో చర్చిస్తామని, కమిటీకి నేతృత్వం వహించిన గోవా ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీలో సభ్యులు..బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి,ఛత్తీస్‌గఢ్ ఆర్థిక మంత్రి ఓం ప్రకాష్ చౌదరి, గుజరాత్ ఆర్థిక మంత్రి కనుభాయ్ దేశాయ్, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్‌సింగ్ చీమా,తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు, తెలంగాణ ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఈ పాపం జగన్‌దే!



- **పశ్చిమ ప్రకాశం దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే రూ. 650 కోట్లు కేటాయించిన నాటి ప్రభుత్వం**
- **ఐదేళ్లు నిర్లక్ష్యం వహించిన గత వైసీపీ ప్రభుత్వం**
- **నేడు రూ.1290 కోట్లకు పెరిగిన వ్యయం**
- **మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజం**

మార్కాపురం (చైతన్యరథం): పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి టీడీపీ ప్రభుత్వం రూ. 650 కోట్లు కేటాయించిందని, కానీ గత వైసీపీ పాలకులు పట్టించుకోకుండా గాలి కొదిలేసారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శక్రవారం నాడు ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలోని నరసింహాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలసి అతి పెద్ద తాగునీటి సరఫరా ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డా. డోలా మాట్లాడుతూ....పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి ప్రభుత్వం ఈ తాగునీటి సరఫరా ప్రాజెక్టుకు రూ. 650 కోట్లు కేటాయించిందన్నారు. గత వైసీపీ పాలకులు 5 ఏళ్లు ఈ ప్రాజెక్టును పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు. వైసీపీ పాలకుల వల్లే నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగింది, ఈ పాపం జగన్‌ది కాదా? 2019 లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈ పాటికి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ.165 కోట్లతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేశాం. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా నేరుగా అర చేతిలోనే సేవలందిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. ఒక్కొక్కరు రూ. 52 వేలు, రూ. 39 వేలు తీసుకొని తల్లులంతా ఆనందంగా ఉన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి డా.డోలా అన్నారు. ఈ సందర్భంగాఈ ప్రాజెక్టు ఫేజ్ 2 కింద తూర్పు ప్రకాశం ప్రాంతానికి కూడా తాగునీరు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని మంత్రి డా.డోలా కోరారు.

# అందరికీ సంక్షేమం, ప్రతి ఊరికీ అభివృద్ధి

- **సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో మంచి పాలన**
- **సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేద, మధ్య తరగతి ప్రజల్లో సంతోషం**
- **సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి**



ముసునూరు (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం వేల్పుచర్ల, బలివే గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. ప్రజలకు అందుకున్న పథకాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆయా గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు మంత్రి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. మంత్రికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి మంత్రి నుదుటన కుంకుమ తిలకం దిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందజేసి, గోడ పత్రికలను గోడలకు మంత్రి స్వయంగా అతికించారు. ప్రభుత్వ పథకాలు అమలు తీరుపట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రతి ఒక్కరూ తమకు పథకాలు ద్వారా లబ్ధి చేకూరిందని, కూటమి పాలనతో తమ బతుకులు మారాయని చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు కొన్ని సమస్యలను తెలియజేయగా ఆరు రహదారులను మంత్రి మంజూరు చేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని, విజయాలను, సూపర్ సిక్స్ పథకాలు అమలును ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే లక్ష్యంతో సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలనా దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షలు కొట్లు అప్పుచేసి వెళ్లిందన్నారు. గత ప్రభుత్వం బటన్ నొక్కడం పైనే దృష్టి పెట్టిందని, రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని అన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. చంద్రబాబు పిలుపుతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు తిరిగి రాష్ట్రానికి తరలి వస్తున్నారని, రూ. 6 లక్షలు 50 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని అన్నారు. రానున్న నాలుగేళ్ల కాలంలో యువతకు 20 లక్షలు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలో మరే రాష్ట్రం కూడా ఇవ్వనంత మొత్తాన్ని పెన్షన్‌గా కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ రూ. 15 వేలు అందజేస్తూ తల్లిదండ్రులపై భారం తగ్గిస్తున్నామన్నారు. దీపం పథకం – 2 ద్వారా ప్రతిఏటా మూడు ఉచిత గ్యాసు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు వచ్చే ఆగస్ట్ 15 తేదీ నుండి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. కేంద్రం ఇచ్చే రూ 6 వేలకు అదనంగా రూ 14 వేలు కలిపి మొత్తం రూ 20 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహాశీల్దారు కే వెంకటరమణ, ఎంపీడీఓ బీవీ సత్య నారాయణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం భూమి పరిశీలన

ముసునూరు మండలం వేలుపుచర్ల లోని ఆరు ఏకరాలు కొండ పోరంబోకు భూమిని ఇళ్ల స్థలాల కోసం అధికారులు, కూటమి నాయకులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఆరు ఏకరాల భూమిని సర్వే చేసి, చదును చేసి ఇళ్ల స్థలాలకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంతమందికి ఇళ్లస్థలాలు పట్టాలు ఇవ్వవచ్చునని తహాశీల్దారును మంత్రి అడగగా 60 మందికి ఇవ్వవచ్చునని తెలిపారు. సర్వే పనులు, లెవెలింగు పనులు పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందజేసేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులతో చిల్లర రాజకీయాలు తగవు

- వైసీపీ నేతలకు మంత్రి సవిత హితవు
- సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్‌లో అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పరామర్శ
- వైసీపీ చిల్లర రాజకీయాలపై ఆగ్రహం
- హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్



సోమందేపల్లి (చైతన్యరథం): ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన విద్యార్థులతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హితవు పలికారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్‌లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన చేసుకున్న ఘటన బాధాకరమని, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అస్వస్థతకు గురైన కేజీబీవీ హాస్టల్ విద్యార్థినులను మంత్రి సవిత పరామర్శించారు. హాస్టల్‌లోని తరగతి గదులను, విశ్రాంత గదులను, వంట గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేజీబీవీ స్కూల్లో ఏడుగులు విద్యార్థులు గురువారం జ్వరంతో బాధపడ్డారని, వారికి వైద్యులు, ఏఎన్‌ఎంలు వైద్య సేవలందించారని తెలిపారు. అనంతరం మరికొందరు కూడా అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇటీవలే విద్యా సంవత్సరం ప్రారంభమైందని, దీనివల్ల కొందరు విద్యార్థులు ఇంటిపై బెంగతో భోజనం చేయడం లేదన్నారు. అదే సమయంలో ఐరన్ ఫోలిక్ మాత్రలను విద్యార్థినులకు అందజేశారన్నారు. ఈ మాత్రల వల్ల కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాటన్నింటి వల్ల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని డీఎంహెచ్‌వో కూడా తెలిపారని వెల్లడించారు. హాస్టల్‌లో 232 మంది విద్యార్థినులు భోజనం చేయగా, కేవలం 17 మంది మాత్రమే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఇప్పుడంతా ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. తాగునీటి నమూనాలన పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం బాధాకరమని, భవిష్యత్తులో మరోసారి ఇటువంటి ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇదే విషయం హాస్టల్ సిబ్బందికి కూడా స్పష్టం చేశామన్నారు.

## విద్యా వ్యవస్థను గాడిలో పడతున్నాం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గత పాలకులు గాలి కొదిలేశారని, తమ ప్రభుత్వం గాడిలో పెడుతోందని మంత్రి సవిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందన్నారు. డైట్ బిల్లులు చెల్లించామని, హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## పెనుకొండలో హాస్టళ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పెనుకొండలో బీసీ హాస్టళ్లకు మరమ్మతులు చేయించామని, మరో బీసీ హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేశామని మంత్రి సవిత గుర్తు చేశారు. రూ.1.50 కోట్లతో గోరంట్లలో కేజీబీవీ హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎంజేపీ స్కూల్‌ను తన సొంత నిధులు రూ.50 లక్షలతో మరమ్మతులు చేయించానన్నారు. మరో నూతన ఎంజేపీ స్కూల్‌ను కూడా పెనుకొండకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సత్యసాయి జిల్లాలోని బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.3 కోట్లు వెచ్చించామన్నారు. సాంఘిక,గిరిజన సంక్షేమ హాస్టళ్ల మరమ్మతుల కోసం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేశామన్నారు. పెనుకొండలో అన్ని సంక్షేమ హాస్టళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. తనతోసహా పలువురు ప్రజాప్రతినిధులు తరుచూ హాస్టళ్లను సందర్శిస్తున్నారన్నారు.

## విద్యార్థులతో చిల్లర రాజకీయాలు మానుకోవాలి

వైసీపీ నాయకులకు శవ రాజకీయాలు, చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని మంత్రి సవిత మండిపడ్డారు. సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్‌లో 70 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతోనూ చిల్లర రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి హితవు పలికారు.

## సీట్లు, టీటీడీ లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది

'హాస్టళ్ల సీట్లు, తిరుమల లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది... ఈ విషయం కల్యాణదుర్గంలో ఎవరిని అడిగినా చెబుతారు. మీ నాయకుడికి శవ రాజకీయాలు... నీకు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిపోయిందని మాజీమంత్రి ఉషశ్రీ చరణ్‌పై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్యాణదుర్గంలో ఎన్ని హాస్టళ్లు ఉన్నాయో నీకు తెలుసా... అయిదేళ్లలో ఏనాడయినా ఏ హాస్టల్ నైనా సందర్శించావా.. అని ప్రశ్నించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కల్యాణదుర్గం వచ్చిన సమయంలో ఓ దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్న విషయం మరిచిపోయావా అని నిలదీశారు. ఆనాడు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే ఆ దళిత బిడ్డ బతికి ఉండేదన్నారు. ఇటీవల జగన్ రెడ్డి వాహనం కింద దళితుడు పడి ప్రాణాలు కోల్పోతే.. ఈడ్చి పక్కన పడేశారన్నారు.

## హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు రావాలి

వైసీపీ నాయకులు మంచి సలహాలు సూచనలు ఇస్తే, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి సవిత తెలిపారు. అంతేగాని విద్యార్థుల పేరుతో చిల్లర రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి సవిత అంటే ఏమిటో పెనుకొండతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. హాస్టళ్ల అభివృద్ధికి అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఏం చేశారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ఏమి చేశామో చర్చకు సిద్ధమా అని ఉషశ్రీ చరణ్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

## ప్రజల మేలు కోసం

# సీఎం చంద్రబాబు నిరంతర కృషి

- ఆర్థిక ఇబ్బందులున్నా... హామీలన్నీ అమలు చేస్తున్నాం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి




అద్దంకి (చైతన్యరథం): ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం నాడు ఇంటింటికీ టీడీపీ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు, మేనిఫేస్టోలోని హామీలు అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కామేపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ మంచి నీటి పథకానికి మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్‌ఆర్ నిధులతో సమకూర్చిన మూడు చక్రాల స్కూటీలను ఏడుగురు దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో చివరగా గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీల రూపంలో వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.

## గత ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో....

గత వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. పెట్టుబడిదారులను బెదిరించి భయాందోళనలకు గురి చేయడంతో వారంతా రాష్ట్రం వదిలి వెళ్లిపోయారన్నారు. అభివృద్ధి ఊసే లేకుండా... అన్ని రంగాల్లోనూ అవినీతికి తెరలేపిన వైసీపీ నేతలు రాష్ట్ర సంపదను దోచుకున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరలా గాడిలో పెట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ నేపథ్యంలోనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మెగా డీఎస్సీ నిర్వహించామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛన్ల పెంపును ఇప్పటికే అమలు చేసామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా అమలు చేయనున్నామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

---

# నీచ రాజకీయాలు జగన్ రెడ్డి నైజం


- చంద్రబాబు, లోకేష్‌పై సింగయ్య భార్యతో తప్పుడు ప్రచారం
- ఆమెతో అబద్ధాలు చెప్పించి కేసు నుంచి బయటపడాలని ఎత్తుగడ
- దళితుల జీవితాలతో ఆడుకుంటున్న జగన్ రెడ్డి
- చంద్రబాబు మాటలను వక్రీకరిస్తున్న వైసీపీ నేతలు
- లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు ధ్వజం



అమరావతి(చైతన్యరథం): దళితుల జీవితాలతో ఆడుకుంటూ జగన్‌రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నాడని లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు మండిపడ్డారు. దళితుడైన సింగయ్యను జగన్ కాన్వాయ్‌తో ఢీ కొట్టి చంపాడు. అది రాష్ట్రమంతా చూసింది. కారుతో గుద్ది మానవత్వం లేకుండా వెళ్లిపోయాడు. వాళ్ల కార్యకర్తలు కూడా గాయపడ్డ సింగయ్యను లాగి ముళ్లపొద్దల్లో పాడేశారు. పోలీసులు వారి బాధ్యతగా మానవత్వం ప్రదర్శిస్తూ సింగయ్యను ఆసుపత్రికి తరలించగా,వైద్యులుకాపాడే ప్రయత్నం చేశారు. టీడీపీ కార్యకర్తలు కూడా పార్టీతో సంబంధం లేకుండా తమ ఊరివాడు అనే అభిమానంతో కల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి పరామర్శించి డబ్బులు ఇచ్చి సాయం కావాలంటే చెప్పమని సింగయ్య కుటుంబ సభ్యులను కోరాడు. మంత్రి నారా లోకేష్ ఫోన్‌లో పరామర్శించి ఏదైనా సాయం కావాలంటే చెప్పండి చేస్తామని దళితుడైన మైనర్ బాబు అనే టీడీపీ నేతను సింగయ్య ఇంటికి పంపించారు. ఒకపక్క జగన్ మానవత్వం మరిచి కనిపిస్తే... మరోపక్క మానవత్వం ప్రదర్శించినటీడీపీ, పోలీస్, వైద్య సిబ్బంది కనిపిస్తున్నారు. సింగయ్య మృతిపై జగన్ మాట్లాడకపోగా, ఈకేసు తన మెడకు చుట్టుకోవడంతో ఎక్కడ జైలుకు పోవాల్సి వస్తుందో అని భయపడి కొత్త ఎత్తుగడ వేశాడు. ఏవరైనా చనిపోతే ఇంటికి వెళ్లి పరామర్శించడం కనీస నైతిక ధర్మం. కానీ జగన్‌రెడ్డి అలాంటి వ్యక్తి కాదు. సింగయ్య భార్యను ఇంటికి పిలిపించుకొని చుట్టూ వైసీపీ నాయకులు చేరి ప్రెస్ మీట్ పెట్టించి... మంత్రి లోకేష్ బెదిరించారని చెప్పించారు. అంబులెన్స్‌లో చంపేశారని చెప్పు, పోలీసులు చంపేశారని చెప్పు అంటూ సిగ్గు, లజ్జా విడిచి చెప్పించినందుకు జగన్ సిగ్గుపడాలి. జగన్‌కు ఇలాంటి లుచ్ఛా రాజకీయాలు అలవాటే. ఒక దళిత వ్యక్తిని కారుతో గుద్ది చంపడమే కాకుండా కుక్కపిల్లలా లాగేశారని ఎంతో ఆవేదనతో ముఖ్యమంత్రి చంద్రబాబు బాధపడితే... దళితులను కుక్కలు అంటున్నాడని వైసీపీ నేతలు నీచపు రాజకీయాలు చేస్తున్నారు. సొంత బాబాయ్‌ని చంపి సీఎం చంద్రబాబే చంపేశాడని ప్రచారం చేశాడు. ఇలాంటి నీచుడితో రాజకీయాలు చేయాల్సిన దౌర్భాగ్యం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు వచ్చినందుకు చాలా బాధపడుతున్నాం. సింగయ్య భార్యతో ఈ విధంగా చెప్పిండచం ద్వారా రానున్న రోజుల్లో కోర్టులో ఆమెను ప్రవేశపెట్టి కేసు నుంచి బయటపడాలనేది జగన్‌రెడ్డి ఎత్తుగడ. టీడీపీకి దళితులంటే ప్రేమ ఉంది. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. రాష్ట్రంలోని దళితులంతా అప్రమత్తంగా ఉండాలి. మన ప్రాణాలు, మానాలతో ఆడేందుకు జగన్ చూస్తున్నాడు. జగన్ గాలి కూడా మన ఇంటి ఛాయలకు రాకుండా కళ్లాపి చల్లాలి. జగన్ రెడ్డి దళితుల జీవితాలతో రాజకీయాలు చేయాలని చూస్తున్నాడు. వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి దళితుడిపైనా ఉందని మాణిక్యరావు హితవు పలికారు.

# పర్యాటకంగా అల్లూరి పార్క్ అభివృద్ధి

- జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్న
- ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షల విరాళం
- ఎంపీలు అప్పలనాయుడు, మస్తాన్‌రావు చెరో రూ.10 లక్షలు
- పాల్గొన్న మంత్రులు అనిత, కొల్లు, దుర్గేష్



గొలుగొండ (చైతన్యరథం): బ్రిటీష్‌వారిని ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు ధైర్యం, శౌర్యం అందరికీ స్ఫూర్తి దాయకమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా , తదితరులు హాజరయ్యారు.

తొలుత అల్లూరి సీతారామరాజు, మల్లుదొర సమాధుల వద్ద నివాళులర్పించారు. అనంతరం అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు గెజిట్ జారీ చేసిన సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అల్లూరి పార్కును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి కోరినట్టు వెల్లడించారు. పార్కు అభివృద్ధికి గతంలో మాజీ ఎంపీ మేరీ విజయ్‌కుమారి నాంది పలికినట్టు గుర్తు చేశారు. అప్పట్లో రూ.20 లక్షలతో అభివృద్ధి చేసినా, తర్వాత గత ప్రభుత్వం నుంచి నిధులు అందలేదన్నారు. దాతల సహకారంతో ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, ఈ దఫా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు మస్తాన్‌రావు యాదవ్ రూ.10 లక్షలు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రూ.10 లక్షలు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షలు పార్క్ అభివృద్ధికి నిధులు ప్రకటించడంతో వారికి స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా, శిథిలమైన ప్రొజెక్టర్ రూమ్ స్లాబ్‌కు మరమ్మతులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వారికి అధికారికంగా ఇప్పటివరకు జీతభత్యాలు లేవని, దాతల సహకారంతోనే వారికి జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారికి పర్యటకశాఖ తరుపున జీతాలు అందేలా చూడాలని స్పీకర్ కోరారు.

అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు సమీకరించి సహాయం చేస్తానని తెలిపారు.

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అల్లూరి పోరాటం యువతకు స్ఫూర్తిగా నిలవాలని, పార్కు అభివృద్ధికి తన వంతుగా ఇచ్చిన రూ.10లక్షలు బాధ్యతగా వినియోగించాలని ఆకాంక్షించారు.

హెూం మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ, అల్లూరి పోరాట స్ఫూర్తిని యువతకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గంజాయి వినియోగాన్ని ప్రోత్సహించేవారికి పథకాలు నిరాకరించే అంశం పరిశీలనలో ఉందన్నారు. పార్కు అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అల్లూరిని రియల్ హీరోగా అభివర్ణించారు. యువతకు ఆయన ఆదర్శమన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడి నాయకత్వంలో అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన పోరాట ప్రదేశాన్ని స్మారకంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. జిల్లా పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ వారిని ఎదిరించిన మహెూన్నత యోధుడని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.

జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి, రాజన్న సూర్య చంద్ర, సర్పంచ్ లోచుల సుజాత, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల నాని బాబు, మాజీ జెడ్పీటీసీ వేణు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌తో ప్రతి ఇంట్లో సంతోషాలు



- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం
- ఏడాదిలో జరిగిన అభివృద్ధి కనిపించడంలేదా?
- గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టించింది
- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని ప్రజల్దరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలంలోని మర్లపాడు, కవిటి అగ్రహారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో శుక్రవారం మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని వివరిస్తూ..కరపత్రాలు పంపిణీ చేశారు. రూ. 1.08 కోట్ల రూపాయలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. నియోజకవర్గంలో రూ.600 కోట్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందన్నారు.కూటమి ప్రభుత్వంఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64లక్షల మందికి పింఛన్ల కింద సంవత్సరానికి రూ.34వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు.మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27లక్షల మందిలబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు.దీపం-2పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటి ఫికేషన్ విడుదలచేసి వాటి పరీక్షలు పూర్తి చేశామని, మరికొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 204 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందిస్తున్నామని,రూ.6వేలు దివ్యాంగ పింఛన్లు, డయాలసిస్ రోగులకు రూ.10వేలు అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు కూటమి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవపథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

### వైసీపీ నేతల విష ప్రచారం

గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు చిన్నా భిన్నం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కనీసం గ్రామాల్లో తట్టెడు మట్టి తీసి అభివృద్ధి చేయని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అందరికీ అమ్మ ఒడి పథకం అనిచెప్పి ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఇచ్చి మొండిచేయి చూపారన్నారు. అదికూడా మూడు సంవత్సరాల మాత్రమే ఇచ్చారని, రైతు భరోసా పేరిట రూ.12,500ఇస్తామని,రూ.7500 మాత్రమే ఇచ్చి ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. వివిధ కారణాల చూపి రాష్ట్రంలో 3.5 లక్షల మంది పింఛన్లు తొలగించారని, వాటిని త్వరలో మంజూరు చేస్తామని చెప్పారు.

వైసీపీ నేతలకు

# సింగయ్య కులం ఇప్పుడు గుర్తొచ్చిందా?

- కారు కింద తొక్కి చంపిన జగన్‌ని నిలదీసి ఉంటే దళిత జాతి మిమ్మల్ని క్షమించేది
- సింగయ్యను చంపిన పాపం జగన్‌ది కాదా
- ఆ కుటుంబానికి మద్దతుగా మాట్లాడిన చంద్రబాబుపై విమర్శలా
- అందుకు సిగ్గనిపించటం లేదా
- వైసీపీ హయాంలో దళితులపై జరిగిన దమనకాండపై నోరెత్తలేదేం
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మండిపాటు



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలకు సింగయ్య కులం ఇవాళ గుర్తుకొచ్చిందా.. అతడిని జగన్ తన కారు కింద తొక్కి చంపిన నాడే జగన్‌ని నిలదీసి ఉంటే దళిత జాతి మిమ్మల్ని క్షమించేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు. సొంతపార్టీ కార్యకర్తను కారుకింద తొక్కి చంపడమే కాక బాధిత కుటుంబం తరఫున మాట్లాడిన చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేస్తారా? సింగయ్యను చంపిన పాపం జగన్ ది కాదా. సింగయ్య కుటుంబానికి మద్దతుగా మాట్లాడిన చంద్రబాబుపై విమర్శలు చేయడానికి మీకు సిగ్గనిపించడం లేదా? నాడు వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని చంపి డోర్ డెలివరీ చేస్తే మీ నోళ్లేమయ్యాయి? నాడు రాజమండ్రిలో ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కి శిరోముండనం చేస్తే మీరంతా ఎక్కడ దాక్కున్నారు? వైసీపీ పాలనలో డా.సుధాకర్, డా. అచ్చెన్న, చీరాలలో కిరణ్ మారణకాండలు జరిగినపుడు వైసీపీ నేతలు సాకే శైలజానాథ్, మేరుగ నాగార్జున ఎక్కడున్నారు? మీరెందుకు జగన్‌ని ప్రశ్నించలేదు? ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులపై జరిగిన దాడులు, దమనకాండలు, అఘాయిత్యాలపై జగన్‌ని నిలదీసి ఉంటే నేడు వైసీపీ నేతలకు ఈ గతి పట్టేదా ? దళిత సంక్షేమం చేశామంటూ గొప్పలు చెప్పుకున్న మీరు కేటాయించిన బడ్జెట్లో 50 శాతానికి మించి ఖర్చు చేశారా? వైసీపీలోని దళిత నేతలు ఇకనైనా జగన్‌కి బానిసత్వం చేయడం మానుకోవాలి. వైసీపీకి దళితుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు మంత్రి డోలా స్పష్టం చేశారు.

# డెన్మార్క్ టెక్నాలజీతో రోడ్ల నిర్మాణం

**- ప్రయోగాత్మకంగా బనగానపల్లె నియోజకవర్గంలో శ్రీకారం**

**- ప్రారంభించిన అర్ అండ్ బీ మంత్రి జనార్ధన్‌రెడ్డి**



బనగానపల్లె (చైతన్యరథం): విజనరీ లీడర్ చంద్రబాబు నిరంతరం కొత్త టెక్నాలజీని అన్వేషిస్తుంటారని ఆర్ అండ్ బీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఇతర దేశాల్లో రోడ్లకు సంబంధించి వస్తున్న అధునాతన టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలనేది ఆయన ఆలోచన.. ఆయన అందిస్తున్న ప్రోత్సాహంతో కొత్త విధానాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలంలో ప్రయోగాత్మకంగా తొలిసారి డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ వినియోగంతో రోడ్ల నిర్మాణాన్ని మంత్రి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ క్రమంలో భాగంగా రోడ్ల నిర్మాణంలో తొలుత తారుతో, ఆయా మెటీరియల్‌ను మిక్స్ చేసే ప్రక్రియను మంత్రి ప్రారంభించారు. డెన్మార్క్ ప్రతినిధులు, ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి తారు, అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్లు కలిపి బిటమిన్ తయారు చేసే మిక్సింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో 20 టన్నుల సామర్థ్యం గల లారీలు మన రోడ్లపై తిరిగేవి.. అయితే నేడు సిమెంట్, గ్రానెట్ ఫ్యాక్టరీల రాకతో దాదాపు 80 టన్నులకు పైగా బరువుతో లారీలు తిరుగుతున్నాయన్నారు. దీంతో కేవలం 3, 4 ఏళ్లలోనే రహదారులు దెబ్బతింటున్నాయి. వీటికి తగినట్లుగానే మన రోడ్ల సామర్థ్యం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఈ రహదారి నిర్మాణాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాం. డెన్మార్క్‌కు చెందిన ఈ ఆధునాతన టెక్నాలజీని.. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హీత్రో ఎయిర్‌పోర్ట్ (లండన్), దుబాయ్ మెట్రో, ఏ-7 మోటార్‌వే (జర్మనీ) లాంటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే విజయవంతంగా ఉపయోగించారు. సాధారణంగా ఒక్క కి.మీ రోడ్డు నిర్మాణానికి రూ. 24 లక్షలు ఖర్చవుతోంది. ఈ టెక్నాలజీ ద్వారా అది రూ. 28 లక్షలకు పెరుగుతుంది. అయితే రోడ్ల జీవిత కాలం మాత్రం 3 సంవత్సరాల నుంచి దాదాపు 8 - 10 సంవత్సరాలకు పెరగనుంది. ఆయా ప్రాంతాల్లో భూమిలో బలాన్ని బట్టి కూడా ఈ రోడ్ల జీవిత కాల పరిమితి మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. రాష్ట్రంలో అధునాతమైన టెక్నాలజీలను అందిపుచ్చుకుని, ప్రజలకు మెరుగైక రవాణా సౌకర్యాల కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు కోరిక. ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలపై ముఖ్యమంత్రితో చర్చించి, వారి సూచనలు, సలహాల మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటాం. ఈ ట్రయిల్ రన్ విజయవంతం అయితే దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడం, లేదంటే ఇంతకంటే తక్కువ వ్యయంతో, ఎక్కువ నాణ్యతతో కూడిన టెక్నాలజీలను అందిపుచ్చుకోవటంపై నిర్ణయం తీసుకుంటాం. నిత్య విద్యార్థిగా మన ముఖ్యమంత్రి పనిచేస్తుంటారు.. ఆయన సూచనల మేరకు గుజరాత్, అసోం వంటి రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రోడ్లను పరిశీలించాం. అసోం వంటి ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు పడుతుంటాయి. అయినప్పటికీ అధునాతన టెక్నాలజీలతో కూడిన రహదారులు వేయడం వల్ల అక్కడ మన్నిక సాధ్యమవుతోంది. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి రాని అవకాశం సంజామల మండలానికి రావడం నిజంగా ఈ ప్రాంత వాసుల అదృష్టం. ఈ రోడ్లకు సంబంధించి నాణ్యతా ప్రమాణాల విషయంలో సాంకేతికంగా కూడా పరిశీలించి అంతిమంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి జనార్ధన్‌రెడ్డి చెప్పారు.

## ఫసల్ బీమా యోజనతో రైతులకు మేలు

**- సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచన**




నిమ్మాడ (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రధాన ఉద్దేశం తుపానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవటం అన్నారు. ఈ పథకం ద్వారా నష్టాన్ని అంచనా వేసి సాగు చేసిన రైతులకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం వర్తింపజేసి పరిహారం అందించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా జిల్లాలో వరి(ధాన్యం), మొక్క జొన్న (మక్కా) పంటలకు బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద రైతులకు సహజ ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించేందుకు ఆర్థిక భరోసా అందివ్వనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక బీమా రక్షణ పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలపై వైసీపీ నీచపు రాజకీయాలు

**- మతిభ్రమించి మాట్లాడుతున్నారు.**

**- దళితులను 100 ఏళ్లు వెనక్కి నెట్టిందే జగన్ రెడ్డి**

**- వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితుల పథకాలన్నీ రద్దు చేశాడు**

**- దళితుల ఆపద్బాంధవుడు చంద్రబాబు**

**- ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నాయకులు రోజు రోజుకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విమర్శించారు. సింగయ్య సాక్షాత్తు జగన్ రెడ్డి కారుకింద పడి నలిగిపోతే... మానవత్వంతో అతడిని ఆస్పత్రికి తరలించాలనే ఆలోచన లేకుండా కుక్కపిల్లను ఈడ్చేసినట్లు పక్కకు లాగేసి వెళ్లిపోయారని సీఎం చంద్రబాబు ఉదహరిస్తే ఆ వ్యాఖ్యలను వైసీపీ నేతలు వక్రీకరించి నీచపు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. దళితులను అభివృద్ధి పథంలో నడిపించింది సీఎం చంద్రబాబు. దళితుల ఆపద్బాంధవుడు చంద్రబాబు. సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితులకు అన్యాయం చేసింది జగన్ రెడ్డి. ఐదేళ్ల కాలంలో దళితుల జీవితాలను విధ్వంసం చేశారు. అనేక మంది దళితులపై కేసు పెట్టారు. కరోనా సమయంలో మాస్క్ అడిగితే దళిత డాక్టర్‌ను చంపేశారు. మాస్క్ లేదని మరో దళిత వ్యక్తి కిరణ్‌ను చంపేశారు. దళితుల అభివృద్ధిని 100 ఏళ్లు వెనక్కి నెట్టి ఈ రోజు నీతులు చెబుతున్నారు. సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరించి దళితులను అవమానపరిచారంటూ తప్పుడు విమర్శలు చేస్తున్నారు. వైసీపీ పాలనలో దళితులకు జరిగిన అన్యాయాల్ని, ఘోరాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఈ విధమైన విష ప్రచారం చేస్తున్నారు. సింగయ్య మరణానికి జగన్ రెడ్డే ప్రధాన కారకుడు. జగన్‌ను చూసేందుకు సొంత పార్టీకి చెందిన సింగయ్య వస్తే కారుతో గుద్ది చంపించేశాడు. ఈ కేసులో ఏ2 గా ఉన్న వ్యక్తి చనిపోయిన వ్యక్తి భార్యను ఇంటికి పిలిపించుకోవడం చట్ట ప్రకారం నేరం కాదా? ఐసీపీ 195 ఏ, 191,192, 228 వంటి సెక్షన్లు దీనికి వర్తిస్తాయని జగన్ రెడ్డి తెలుసా? సింగయ్య కేసులో పాతాళానికి కూరుకుపోయిన జగన్ బయట పడేందుకే సింగయ్య భార్య చేత తప్పుడు ప్రెస్ మీట్‌లు పెట్టించాడు. ఇలాంటి చర్యలతో ప్రజల్లో ఇంకా చులకన అవుతారనే విషయాన్ని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని ఎమ్మెల్యే రామాంజనేయులు హితవు పలికారు.



## అధికారం పోయినా చెవిరెడ్డి అహంకారం తగ్గలేదు

**- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**



అమరావతి (చైతన్యరథం): అధికారులు అంటే లెక్కలేనితనం వైసీపీ నేతల్లో ఇంకా కనిపిస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ (పులివర్తి నాని) ధ్వజ మెత్తారు. అధికారుల పట్ల దురుసు ప్రవర్తన వారి పెత్తందారీ పోకడలకు అద్దం పడుతోందన్నారు. అధికారం పోయినా వైసీపీ నేతల్లో పెత్తందారీ పోకడలు పోలేదు అనడానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దురుసు ప్రవర్తనే నిదర్శనం. మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారుల విచారణకు సహకరించాల్సింది పోయి... మీ అంతుతేలుస్తా, సిట్ కార్యాలయం ముందుఇంటిని అద్దెకు తీసుకొని ఒక్కొక్కరి తాట తీస్తానని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెదిరించిన తీరుఆయన అహంకార ధోరణికి నిదర్శనం. విచారణ చేస్తున్న అధికారులపై ఈరకమైన దురుసు ప్రవర్తన వైసీపీ నాయకుల సైకో మనస్తత్వాన్ని తెలియజేస్తోంది. అధికారం పోయినా ఇంకా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అహంకారం దగ్గలేదు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా చెవిరెడ్డిలాంటి మూర్ఖుల్లో ఇంకామార్పు రాలేదు. ఇంకా వైసీపీప్రభుత్వమే ఉందన్న భ్రమలో ఉన్నాడు. జైలు జీవితం తప్పదని తెలిసే విజయవాడ జైలులో చెవిరెడ్డిరంకెలు వేస్తూ చిందులు తొక్కుతున్నాడు. తప్పుచేశాడు కాబట్టే చెవిరెడ్డిలో ఈవిధమైనభయం, ఆందోళనలు కనిపిస్తున్నాయి. మద్యం కుంభకోణంలో ఉన్న ఏ ఒక్కరినీ ఈప్రభుత్వం విడిచిపెట్టదని వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలని పులివర్తి నాని హెచ్చరించారు.

## పెద్దిరెడ్డి సిండికేట్‌తోనే మామిడి కుదేలు

**- జగన్ ఐదేళ్ల పాలనలో ఏనాడైనా రైతును పట్టించుకున్నారా**

**- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ నీచమైన రాజకీయాలు చేస్తోందని చిత్తూరుజిల్లా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మామిడి రైతుల విషయంలో అనవసర రాద్ధాంతానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ప్రభుత్వంపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు రైతు పక్షపాతి. మామిడి రైతుకు సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించింది. ఏ అర్హతతో జగన్ ఈనెల 9న బంగారు పాళ్యెంకు వస్తున్నారు? ఏ రోజైనా మామిడి రైతుకు జగన్ ఒక్క రూపాయి సబ్సిడీ ఇచ్చారా? వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ రోజూ మామిడి రైతుల గురించి జగన్ మాట్లాడలేదు. వైసీపీ హయాంలో గుజ్జు పరిశ్రమలు సక్రమంగా తెరుచుకోలేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం నడిపే గుజ్జు పరిశ్రమ దగ్గరకు వెళ్ళి జగన్ నిరసన వ్యక్తం చేయగలడా? పెద్దిరెడ్డి కుటుంబం గుజ్జు పరిశ్రమలతో సిండికేట్‌గా మారడంతోనే మామిడికి రేట్లు తగ్గాయి. జగన్ పర్యటనకు నేను కూడా వస్తాను. కొన్ని ప్రశ్నలు నేను వేస్తాను. గతంలో మామిడి రైతులను ఎందుకు ఆదుకోలేదని అడుగుతాను. కొన్ని రోజుల కు ముందు రోడ్డుపై మామిడికాయలు పారబోసిన వ్యక్తి వైసీపీ కార్యకర్త. అతడిపై పోలీసులు కేసు కూడా నమోదు చేశారని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు.

### బ్రాహ్మణులకు ఎవరు మేలు చేశారో

# చర్చకు వచ్చే దమ్ముందా?



- వైసీపీ నేతలకు టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ సవాల్
- దేవాలయాలపై కుటిల రాజకీయాలు చేస్తున్నారు
- ఐదేళ్ల పాలనలో ఆలయాలకు, బ్రాహ్మణులకు చేసిందేమీ లేదు
- కూటమి పాలనలో మేలు జరుగుతుంటే ఓర్వలేక విషప్రచారం
- ప్రసాదాల్లో బొద్దింకలు, మేకులు పెట్టి దేవాలయాల ప్రతిష్ఠను దిగజార్చే కుట్రలు
- టీటీడీ క్యూలైన్లలో రచ్చ చేసి దొరికిన వైసీపీ కార్యకర్తే దీనికి నిదర్శనం
- దేవాలయాల జోలికి వస్తే.. 11 సీట్లు కూడా రావు

అమరావతి (చైతన్యరథం): బ్రాహ్మణులకు ఎవరు మేలు చేశారో దమ్ముంటే చర్చకు రావాలని వైసీపీ నేతలకు టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో బ్రాహ్మణులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. దీంతో పాటు పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తుల కింద గుర్తించాలని సీఎం చంద్రబాబును కోరగా.. దీనిపై లేబర్ డిపార్ట్‌మెంట్‌తో చర్చించి ముందుకు వెళ్లాలని ఆయన సూచించనట్లు బుచ్చిరాంప్రసాద్ తెలిపారు.

సమాజంలో శాంతిని, ఐక్యతను సేవా దృక్పథాన్ని పెంపొందించేవి దేవాలయాలు అన్నారు. ఇలాంటి దేవాలయాలను కుటిల రాజకీయాలకు వైసీపీ వాడుకుంటోంది. గోవుల మృతిపై దుష్ప్రచారం చేశారు. శ్రీశైలం ప్రసాదంలో వారే బొద్దింక పెట్టి గొడవ చేశారు. దుర్గమ్మ ప్రసాదంలో మేకుల పేరుతో రచ్చచేశారు. తిరుమల క్యూలైన్లలోని కంపార్ట్‌మెంట్‌ల్లో గొడవలు చేశారు. విచారణ జరిపితే ఈ గొడవ చేసింది వైసీపీ కార్యకర్త బొద్దిలి అచ్చారావు అని తేలింది. వైసీపీ నాయకులు ఎంత దుర్మార్గులంటే.. దుర్గమ్మ చెంత దుర్మార్గాలు చేస్తారు. అప్పన్న చెంత అరాచకాలు చేస్తారు, మల్లన వద్ద మూర్ఖపు పనులు చేస్తారు. గోమాతల మృతిపై కాలకేయులుగా మారి ఘోరాలు చేస్తారు. వైసీపీ నాయకులు చేస్తున్న పనులు పాములుగా మారి వారినే వెంబడిస్తాయి. ఈనాటి ఖర్మ ఈనాడే అన్నట్లుగా వైసీపీ నేతలు తప్పులకు ఇక్కడే ఖర్మ అనుభవించక తప్పదు. ప్రజలు చాచికొట్టినా వైసీపీ నేతలకు బుద్ధిరావడం లేదని బుచ్చిరాంప్రసాద్ దుయ్యబట్టారు.

**దేవాలయాల్లో ఎన్నో దురాగతాలు**

దేవాలయాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వైసీపీ పాలనలో దేవాలయాలపై జరిగిన దురాగతాలు అనేకం. రామతీర్థంలో రాములవారిపై దాడి, రాజమండ్రిలో వినాయకుడికి అపచారాలు, అంతర్వేదిలో రథాన్ని తగలబెట్టించడం, విజయవాడలో అమ్మవారి వెండి సింహాలు దొంగిలించడం, శ్రీశైలంలో ఆగమ శాస్త్రాన్ని పక్కన పెట్టి వారి ఇష్టం వచ్చినట్లు చేయడం, తిరుమలలో అన్యమత ప్రచారం చేయడం, పవిత్రమైన వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేయడం.. వైసీపీ నేతల పాపాలు అనేకం. నేడు కూటమి పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయి. అన్ని దేవాలయాల్లో అన్న ప్రసాదాలు పెడుతున్నారు. దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణ కోసం బోర్డు వేస్తామని చెప్పాం.. చెప్పినట్లే చేశాం. ధూపదీప నైవేథ్యం కింద రూ.50 వేలు లోపల ఆదాయం ఉన్న ఆలయాలకు ఐదు వేల నుండి పదివేల రూపాయలు ఇస్తామని చెప్పాం. అలాగే రూ.50 వేలు పైన ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే పూజారులకు రూ.10 నుండి 15 వేలు ఇస్తామని చెప్పాం. ఆ విధంగానే ఇస్తున్నాం. నెలన్నరలోనే జీవోను కూడా ఇచ్చామని బుచ్చిరాంప్రసాద్ స్పష్టం చేశారు.

**చెప్పినవన్నీ చేస్తున్నాం.**

వేదం చదువుకునే ప్రతి విద్యార్థికి మూడు వేల రూపాయలు అందిస్తున్నాం. వైదిక ఆగమశాస్త్ర సంబంధిత ఆచారాల్లో ఆలయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని చెప్పాం.. చెప్పినట్లే మేము ఆలయ కమిటీలు వేశాం. ఆగమ శాస్త్రాలకు ప్రభుత్వం గౌరవం ఇస్తుంది. గత ప్రభుత్వంలో దేవాలయాలపై జరిగిన దాడులపై ఎంక్వైరీ చేస్తున్నాం. దోషులందరినీ కచ్చితంగా శిక్షిస్తాం. బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీలను బలోపేతం చేస్తామని చెప్పాం. అందులో భాగంగా బడ్జెట్‌లో బ్రాహ్మణ కార్పొరేష్‌కు రూ. 340 కోట్లు ఇచ్చాం. అపర కర్మలు చేసేవారికి ప్రతి నియోజకవర్గంలో ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మఠాధిపతులు, పిఠాధిపతులతో చర్చించి ఏ విధంగా ముందుకు వెళ్లాలో నిర్ణయిస్తాం. దాదాపు 90 శాతం వరకు మెనిఫెస్టోలోని హామీలను అమలు చేశామని బుచ్చిరాంప్రసాద్ తెలిపారు.

**వైసీపీ పాలనలో అన్నింటా మోసమే..**

2019 –2024 వైసీపీ మేనిఫెస్టోలో అసలు బ్రాహ్మణ సంక్షేమమనేదే లేదు. ధూపదీప నైవేథ్యాలకు ఇచ్చే మొత్తాన్ని, అర్చకుల వేతనాలను పంచాయతీల ప్రకారం పెంచుతానని మాట తప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి మోసంచేశారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో బ్రహ్మణులకు చేసిందేమీ లేదు. వాసమి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారంగా చేస్తామని చెప్పినట్లే చేస్తున్నాం. ప్రతి గుడి బోర్డులో ఒక బ్రాహ్మణ డైరెక్టర్‌ను, ఒక నాయి బ్రాహ్మణ డైరెక్టర్‌ను నియమిస్తామని చెప్పాం. దాని కోసం దేవాలయాల కమిటీల్లో సభ్యుల సంఖ్యను పెంచారు. దానిలో భాగంగా 11 దేవాలయాల్లో కమిటీలు వేస్తున్నాం. కూటమి పాలనలో అందరికీ మేలు జరుగుతుంది. దేవాలయాల మీద వైసీపీ నేతలు దాడి మానకుంటే.. ఈ సారి ఆ 11 సీట్లు కూడా రావని బుచ్చిరాంప్రసాద్ హెచ్చరించారు.

# క్వాంటమ్.. ఏపీకి సాంకేతిక సొబగు!

క్వాంటమ్ వ్యాలీ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్. రాష్ట్రాభివృద్ధికి, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు –గేమ్ ఛేంజర్! క్వాంటమ్ టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలు, స్టార్టప్‌లతో అనూహ్య ఉద్యోగావకాశాలు ఆవిష్కృతం కానున్నాయి. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఏపీకి అంతర్జాతీయ గుర్తింపు ఖాయం. రాష్ట్రాన్ని టెక్ డెస్టినేషన్ చేయగల సత్తా క్వాంటమ్‌ది. ప్రజా రాజధాని అమరావతిలో ఏర్పాటవుతోన్న క్వాంటమ్ వ్యాలీవైపు పలు దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి. సాధారణ కంప్యూటింగ్‌ను తలదన్నే శక్తి క్వాంటమ్ టెక్నాలజీ సొంతం. దీని ద్వారా 2035నాటికి ప్రపంచం దాదాపు రెండు లక్షల కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక ప్రయోజనాలను పొందగలదని అంచనా. ముఖ్యంగా కెమికల్స్, లైఫ్ సైన్స్, ఫైనాన్స్, మొబిలిటీ రంగాలపై క్వాంటమ్ కంప్యూటింగ్ అమితమైన ప్రభావం చూపనుంది. ఆ సాంకేతికతపై పట్టు సాధించడానికి అనేక దేశాలు భారీగా వెచ్చిస్తున్నాయి. సాంకేతిక విప్లవాన్ని ముందుగానే అంచనా వేయగల విజనరీ చంద్రబాబు నాయుడు –ఈ క్వాంటమ్ వ్యాలీ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారంటేనే.. భవిష్యత్‌పై క్వాంటమ్ మిషన్ ప్రభావం ఏరీతిన ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ ఐటీకి ఐకానిక్‌గా నిలిచిన హైటెక్ సిటీ మాదిరిగానే.. అమరావతిలో నిర్మిస్తోన్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికీ ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ నిచ్చే ఆలోచన చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రెండు దశల్లో సాగే క్వాంటమ్ వ్యాలీ మిషన్‌కు రూ.4,000 కోట్లు ఖర్చుకానుందని అంచనా.

**ఐటీ సంస్కరణల విజనరీ చంద్రబాబు**

క్వాంటమ్ ఇన్నోవేషన్ హబ్‌గా ఏపీని నిలపడం, జాతీయ క్వాంటమ్ మిషన్‌లో భాగస్వామ్యం కావడం, నాలెడ్జ్ ఎకానమీని బలోపేతం చేయడం –ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ విజన్. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్–మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్– డివైజ్‌లపై ప్రధానంగా దృష్టి పెట్టారు క్వాంటమ్ మిషన్‌కు నేతృత్వం వహిస్తోన్న సీఎం చంద్రబాబు. ఐటీ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐటీ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ –క్వాంటమ్ నిపుణుల కమిటీలో సభ్యులు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ తొలిదశ 2025–27నాటికి, రెండో దశ 2027–2030 నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. మొదటి దశలో మౌలికవసతుల కల్పన, ఎడ్యుకేషన్–రీసెర్చ్, పైలెట్ ప్రోగ్రాంలు, రెండో దశలో గ్లోబల్ లీడర్ షిప్‌గా ఏపీ ఎదగడం, వాణిజ్యం, ఎగుమతి సామర్థ్యం పెంపొందిచుకోవడంవంటి అంశాలు ప్రధానంగా ఉంటాయి. క్వాంటమ్ ఆధారిత పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నెలకొల్పడంలో ఏపీ పైలెట్ రాష్ట్రంగా వ్యవహరిస్తోంది. క్వాంటమ్ టెక్నాలజీ సామర్థ్యాలను సమర్థంగా విస్తరించడం ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడమే కాదు, ఏపీని వనరుల కేంద్రంగా మలచాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యంగా కనిపిస్తోంది.

**ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టితో ఎంవోయూ**

ప్రపంచంలోనే 8వ కేంద్రం, ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో ఆవిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే –ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టితో ఎంవోయూలు కుదుర్చుకుంది. 2026 జనవరి 1నాటికి క్వాంటమ్ తొలి దశను ఆవిష్కరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పాలనకు సాంకేతికతను అనుసంధానిస్తే –అద్భుతాలు చూడొచ్చన్నది చంద్రబాబు విజన్. కాలానుగుణంగా అనుగుణమైన సంస్కరణలు చేపడుతూనే వస్తున్నారు కూడా. 2001లో ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకు ఈ–సేవా కేంద్రాలను ప్రారంభించారు. ప్రజలు బిల్లులు చెల్లించటం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందటం, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలు, టికెట్లువంటి సేవలను– డిజిటలైజ్ చేసి ప్రజల వరకూ తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది. వైద్య పరికరాల తయారీకి దేశంలోనే కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించి.. 2016లో విశాఖలో మెడ్ టెక్ జోన్ స్థాపనకు శ్రీకారం చుట్టారు. మెడ్ టెక్ జోన్‌లో 140కి పైగా కంపెనీలు ఇప్పుడు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి రోజూ 100 వెంటిలేటర్లు, 500 ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లువంటి వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. దేశీయంగా వైద్య పరికరాల ఉత్పత్తి పెరిగింది. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి వ్యాప్తిదశలో కోవిడ్–19 రాపిడ్ కిట్లను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించింది. అలాగే వాతావరణ సమాచారం, డ్రోన్లు, బయోమెట్రిక్ వ్యవస్థ, ఇతర సాంకేతికతల ద్వారా డేటాను రియల్ టైమ్‌లో సేకరించి పరిపాలనలో సమర్థతను పెంచేందుకు 2017లో రియల్ టైం గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టారు. దీనిని విపత్తుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పరిపాలనా కార్యకలాపాలలో వినియోగించారు. వరదలు, తుఫానులు, పిడుగులు వచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**క్వాంటం వ్యాలీ.. చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం**

ప్రజా సేవల్లో డ్రోన్ వినియోగాన్ని మరింత విస్తరింపచేయాలని, ముఖ్యంగా వ్యవసాయ, రవాణా, ప్రజాసేవలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు చంద్రబాబు. దీని ద్వారా సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యం పెట్టుకున్నారు. ఇందు కోసం డ్రోన్ పాలసీని కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. పోలీసు విభాగంలో డ్రోన్ వినియోగాన్ని పెంచారు. ట్రాఫిక్‌ను తగ్గించడం, నేరాలు, అసంఘటిత కార్యకలాపాలు జరగకుండా డ్రోన్లు డేగలవలే కాపు కాయడం అంటే చంద్రబాబు దార్శనికతే. దేశంలో మొట్టమొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్‌కి మంత్రి నారా లోకేశ్ నాంది పలికారు. వినియోగదారుడి చేతుల్లోకే ప్రభుత్వం సేవలు వస్తున్నాయి. పథకాల సమాచారాన్ని నేరుగా అందించడంతోపాటు ప్రజలు తమ సమస్యలను, అభ్యర్థనలను, సూచనలను తెలియజేసేందుకు అవకాశం దక్కింది. ఈ పద్ధతిలోనే ప్రజలు ప్రభుత్వంనుంచి నేరుగా సమాచారం పొందుతారు. ప్రజలకు నేరుగా సమాచారం అందించడమే కాకుండా ప్రభుత్వ కార్యాచరణలపై పారదర్శకత పెరుగుతుంది. ప్రజలు తమ సమస్యలను వాట్సాప్‌లో నివేదించడం, అవి పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించనున్నారు. ప్రస్తుతం వివాహ ధ్రువీకరణ పత్రం, బస్సు, దేవాలయ దర్శనం టికెట్లు, పరీక్ష హాల్ టికెట్లు, ఫలితాలు, ఫిర్యాదుల పరిష్కార సేవలు, కరెంట్ బిల్లులు, కొత్త కనెక్షన్లు, వాటర్ కనెక్షన్లు, ట్రేడ్ లైసెన్స్, మునిసిపల్, రెవెన్యూ సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు, హోంశాఖ సేవలు.. ఇలా 500లకు పైగా ప్రభుత్వ సేవలను ప్రజలు వాట్సాప్‌లోనే పొందే అవకాశం దక్కింది. విశాఖను ఆర్థిక సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 2016లో ఫిన్ టెక్ వ్యాలీని ప్రారంభించారు. ఫిన్ టెక్ వ్యాలీ బ్లాక్‌చెయిన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీవంటి రంగాలలో పెట్టుబడులను ఆకర్షించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధానిగా విశాఖ ఉండడానికి ఫిన్ టెక్ వ్యాలీ దోహదపడింది. ప్రతి ఇంటికి హై–స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ అందించడానికి, నిరంతరాయంగా పేద ప్రజలు కూడా టీవీ ఛానెళ్లను వీక్షించేందుకు 2016లో ఏపీ ఫైబర్ నెట్‌ను చంద్రబాబు ప్రారంభించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయస్థాయి గుర్తింపు లభించనుంది. ఏపీ భవిష్యత్‌ను దిగ్దింతాలకు తీసుకెళ్లే చంద్రబాబు మిషనే –క్వాంటమ్ వ్యాలీ!

- నీరుకొండ ప్రసాద్

# జోరుగా సాగుతున్న 'సుపరిపాలనలో తొలి అడుగు'


బనగానపల్లెలో ప్రచారం చేపడుతున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి


మంత్రితో కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని


ఒంగోలులో మహిళలకు అవగాహన కల్పిస్తున్న దామచర్ల జనార్థన్


యర్రగొండపాలెంలో ఎరిక్షన్‌బాబు, నూకసాని బాలజీ, బ్రహ్మం చౌదరి


పెడనలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచారం


సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నా కరపత్రాలు పంపిణీ


ఎంపీ పార్థసారథితో కలిసి ప్రచారం చేపడుతున్న పరిటాల శ్రీరాం


సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న తోయక జగదీశ్వరీ


నందికొట్కూరులో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎంపీ బైరెడ్డి శబరి


తాళ్లపూడి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ముప్పిడి


మహిళా రైతులతో కలిసి విజయ సంకేతం చూపిస్తున్న పల్లె సింధూరరెడ్డి


మడకశిరలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు

# ఆర్పీల మూడేళ్ల పరిమితి రద్దు చారిత్రాత్మకం

**● తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత**



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లను (ఆర్పీలు) ప్రభుత్వం అన్ని విధాలు అదుకుంటుంది. పట్టణ మురికివాడల్లో పొదుపు సంఘాల ద్వారా ఇతర ప్రభుత్వ సేవల ద్వారా కష్టపడుతున్న రీసోర్స్ పర్సన్లకు మూడేళ్ల పరిమితి రద్దు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. గత వైసీపీ ప్రభుత్వం ఆర్పీలకు విధించిన మూడేళ్ల కాలపరిమితి నియమాన్ని రద్దు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసింది. "ఆర్పీగా ఎవరైనా కేవలం మూడేళ్ల వరకే పనిచేయాలి" అనే పరిమితిని పూర్తిగా రద్దు చేసి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పాటు పడుతుంది. ఆర్పీల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా మూడేళ్ల కాలపరిమితి నియమాన్ని చంద్రబాబునాయుడు రద్దు చేశారు... ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్లు అనేవారు ప్రభుత్వ పాలనలో అతి ముఖ్యమైన బలంగా నిలుస్తున్నారు. వీరు స్వయం సహాయక సంఘాల ఏర్పాటులోనూ, ఉపాధి అవకాశాల కల్పనలోనూ, మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలోనూ కీలకంగా పని చేస్తున్నారు. రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో, మహిళల ఆర్థిక స్వావలంబనలో, మరియు పేద కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడంలో మెప్మా రిసోర్స్ పర్సన్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరు స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో, బడ్జెట్ యాజమాన్యంలో, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజలతో మధ్యవర్తిత్వం చేస్తున్నారు. ఆర్పీల వ్యవస్థ ద్వారా స్త్రీ సాధికారత సాధించడమే కాకుండా, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు నూతన దిశలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఆర్పీల ఆర్థిక భద్రత, ఉద్యోగ స్థిరత్వం, జీవన నాణ్యత పెంపు కోసం తీసుకున్న టీడీపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు దేశవ్యాప్తంగా పాజిటివ్ స్పందనలు పొందుతున్నాయి.గత ప్రభుత్వ వ్యవహారాల్లో మూడు సంవత్సరాల పరిమితి విధించడం వలన వారికి నిరుద్యోగ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఇప్పటి కొత్త ప్రభుత్వం ఆ పరిమితిని పూర్తిగా రద్దు చేసి ఆర్పీల భవిష్యత్తును భద్రతపరిచింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆర్పీలకు ఆదాయం రెట్టింపు అయ్యేలా మార్గం సుగమం కావడం శుభసూచికం.

# ప్రజాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**● రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



అరకువేలి (చైతన్యరథం): ప్రజా అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, కూటమి పరిపాలనతోనే ప్రజలకు ఆనందమని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం, అడ్డుమండ పంచాయతీ అడ్డుమండ గ్రామంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైందన్నారు. ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశంపార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం," అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబునాయుడు సంకల్పాన్ని చాటిచెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు.

# జడ్పీ సమావేశంలో పాల్గొన్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం జరిగిన సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ముందుగా అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి సుదీర్ఘ చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్లు కాలువలు, తాగునీటి, వనరులు గురించి ప్రస్తావించి నిధులు కేటాయించాలని ప్రతిపాదించారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాం : యార్లగడ్డ



హనుమాన్‌జంక్షన్ (చైతన్యరథం): రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవానికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన బాపులపాడులోని హనుమాన్ నగంలో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావ్ ముందుగా హనుమాన్‌నగర్‌లోని విగ్నేశ్వర ఆలయంలో పూజలు చేసిన అనంతరం హనుమాన్ నగర్‌లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లస్థలాల దరఖాస్తులు సచివాలయంలో తీసుకోవడం లేదని స్థానికులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. స్పందించిన యార్లగడ్డ ఇళ్ల స్థలాల దరఖాస్తులను ఆఫ్ లైన్లో తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు క్యాబినెట్లో తీర్మానం చేశామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు అందరికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు తన సిద్ధంగా ఉన్నానని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి

- ప్రజలకు మేలు చేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- గత వైసీపీ, నేడు కూటమి ప్రభుత్వాల ఏడాది పాలన బేరీజు వేసుకోండి
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఇంటిలోనూ లబ్ధి చేకూరిందని ప్రజలే చెబుతున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న కూటమి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఏడాదిలో గత వైసిపి ప్రభుత్వ విధ్వంస పాలన,నేటి కూటమి ప్రభుత్వాంలో అభివృద్ధి సంక్షేమ పాలనను బెరీజు వేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపట్ల ఇంటింటికి, గడపగడపకు ప్రజలు ఆనందంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకొల్లు పట్టణ 20 వార్డు లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు పట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రతి ఒక్కరూ, తమకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలన విధ్వంసంతో సాగిందన్నారు. పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే అన్ని వర్గాల ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి 13వేలు చొప్పున, ఉచిత గ్యాస్ సిలిండర్, పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు జరిగాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో, వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయల పెంపు ఐదేళ్లు పట్టగా నేడు ఒకేసారి పెంచి అందజేశామన్నారు. వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు, పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. ముందుగా మంత్రి రామానాయుడుకు వార్డు ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలికారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. పొగాకు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు.

# ఉయ్యూరులో సుపరిపాలనలో తొలి అడుగు

ఉయ్యూరు (చైతన్యరథం): రాష్ట్రంలో బడికి వెళ్లి చదువుకునే ప్రతి ఒక్కబిడ్డకి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, వారికి అమలైన పథకాలు గురించి వివరించారు. కూటమి పాలనతో రాష్ట్రంలో శాంతి నెలకొందని రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు.

# అభివృద్ధికి అందలం- సుపరిపాలనే మా లక్ష్యం

- కూటమిది అభివృద్ధి - వైసీపీది విధ్వంసం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి



రామచంద్రపురం (చైతన్యరథం): గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విధ్వంసమే ఆలంబనగా పని చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని 24, 25, 26, 27, 28, వ వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు పరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ స్వయంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల యొక్క అభిప్రాయాలను మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. వార్డుల్లో మంత్రి సుభాష్‌కు ఘనంగా స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజల కష్ట సుఖాలు వింటూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని, విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గాడిన పెట్టి వికాసం దిశగా పయనింప చేస్తున్నారని, సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు ప్రజల్లో ఆనందం కనిపించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్నామన్నారు. కూటమి పాలన పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ప్రజల కష్టసుఖాలు, అవసరాలు తెలుసుకుని భవిష్యత్తులో మరింత మంచి పాలన అందించే ఉద్దేశంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. గత వైసిపి పాలనలో పెద్ద పెద్ద పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయని, దానివల్ల నిరుద్యోగులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆర్థికంగా వెనకబడ్డ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా గాడిలో పెట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల రిశ్వంత రాయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉంది

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి నెలకొందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 46వ డివిజన్‌లో 3వ రోజు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాలరాయుడు, నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా తదితరులతో కలిసి డివిజన్ నాయకులు మొకమాటి సత్యనారాయణ, అగురు ధన్‌రాజ్, పిడిమి ప్రకాష్, తురకల నిర్మల, మండల రవి, కేబుల్ మురళి, బూరారమణ, నాయుడు పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలనకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని, విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్ర ప్రయాణం సాగుతోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలన చేసి, అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. పేదరికం లేని ఇల్లు చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలకి ఇచ్చిన మాట కోసం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. తమపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న పుష్కరాల నాటికి నగరం రూపురేఖలు మార్చి మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# రాజమహేంద్రవరంలో ఇంటింటికి టీడీపీ నేతలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం హుకుంపేట పంచాయితీ వరలక్ష్మి కాలనీ నందు రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అదేశానూసారం రూరల్ మండల అధ్యక్షులు మత్సెటి శివప్రసాద్, తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, గ్రామ అధ్యక్షులు దుద్దుపూడి రమేష్, ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధులగా యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ మరియు నియోజకవర్గ పరిశీలకులు డొక్కా నాథ్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ... గడిచిన ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు, విపరీతంగా ప్రోత్సహించిన జగనమోహన్‌రెడ్డి నేడు వారూ చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం మీదకి నెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నాటి పాలకుల చేతిలో నష్టపోయిన రాష్ట్రాన్ని నేడు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ కేంద్రం సహకారంతో అభివృద్ధితో పాటుగా సంక్షేమన్ని అందిస్తూ ప్రజలు వద్దకి వెళ్లి వారి అవసరలను తెలుసుకోమని నూతనంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వున్న నాయకుడు వంగవీటి రంగా

**●విజయవాడలో వంగవీటి రంగా జయంతి... పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజానాయకుడు వంగవీటి రంగా అభిమానులు లేని ప్రాంతం లేదని, రాష్ట్ర ప్రజల గుండెల్లో రంగా చిరస్థాయిగా మిగిలివున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం కండ్రికలో వంగవీటి రంగా సర్కిల్ వద్ద వంగవీటి మోహనరంగా ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో రంగా 78వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శివనాథ్ ముందుగా వంగవీటి రంగా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

**ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ...** ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. కృష్ణలంక ప్రాంతంలో ఎవరికి ఏ కష్టమైనా అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించేవారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తుది శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. రంగా అనుచరుడిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్నాడన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా విజయవాడ నగరం ప్రయాణిస్తుందన్నారు. అందరం కలిసి రంగా ఆశయాల సాధన కోసం కృషి చేద్దామన్నారు.

**ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...** రంగా ఒకశక్తిగా ఆనాడు ప్రజలకు అండగా నిలబడి సమస్యలను పరిష్కరించాడన్నారు. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చి నగరంలో జీవించే వారికి, అరాచక శక్తుల నుంచి కాపాడి అండగా వుండేవారన్నారు. రంగ కుటుంబంతో వున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు.రంగా ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ప్రతి ఇంట్లో సంతోషం నింపుతోంది

**●వేమూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి ఇంట్లో సంతోషం నింపుతోందని నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం చుండూరు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజలు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టీడీపీ యాప్ ద్వారా అప్డేట్ చేయించామని, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుండూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది కూటమిపాలనలో ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం

**: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే... ఇంటింటికి రెట్టింపు సంక్షేమం అందుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 33, 34,35... వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పార్టీ నేతలతో కలిసి... ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము... ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే వారికి ప్రచార కరపత్రాలను అందచేశారు. వార్డు పర్యటనలో భాగంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.


# నందిగామలో కంది రైతులకు ఊరట : దేవినేని ఉమామహేశ్వరరావు




నందిగామ (చైతన్యరథం): నందిగామ నియోజకవర్గంలోని వీరులపాడు మండలం చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాల కంది రైతులు ఎదుర్కొన్న కందుల కొనుగోలు సమస్యకు మాజీ ఇరిగేషన్ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు సత్వర చర్యలతో పరిష్కారం లభించింది. ప్రభుత్వ మద్దతు ధర రూ.7,500/- క్వింటాల్‌కు లభించాల్సిన కందులను, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆగిపోవడంతో రైతులు దళారులకు రూ. 6,000/-కే అమ్మవలసి వచ్చింది, దీని వల్ల బస్తాకు రూ.1,500/- నష్టం చవిచూసే దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో 200 టన్నుల కందులు కొనుగోలు కాకుండా ఉండటంతో, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ఈ నష్టం సుమారు 3 కోట్ల రూపాయలకు చేరుకునే ప్రమాదం ఉండగా, రైతులు తమ కందుల బస్తాలతో దేవినేని ఉమా కార్యాలయానికి చేరుకొని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కందులు అమ్మకపోతే తదుపరి పంట సాగు అసాధ్యమని వాపోయారు. ఈ సమస్యను సీరియస్‌గా స్వీకరించిన దేవినేని ఉమా, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులు నష్టపోకూడదనే సంకల్పాన్ని గొప్పగా వివరించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని మా నిర్ణయం అన్నారు. 200 టన్నుల కందులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి అధికారులు, మిల్లర్లు, కంది వ్యాపారులతో చర్చలు జరిపాము. రైతులను ఆదుకోవడమే మా కర్తవ్యం," అని ఉమా స్పష్టం చేశారు.

# ఆటోనగర్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించండి : ప్రత్తిపాటి

**● ప్లాట్ల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశం**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఆటోనగర్‌లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టి.. పిచ్చిచెట్లను తొలగించి.. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణపరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కోరారు. అలానే చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరులకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి.. సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికుల తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు తమకు పంపిస్తానని, వెంటనే తమరు వాటిపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి డైరెక్టర్ని కోరారు. ముఖ్యంగా స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, ఇతర ప్రాంతాలవారిని ఆటోనగర్‌లోకి అనుమతించవద్దని, ఇప్పటికే ఎవరికైనా ప్లాట్లు కేటాయిస్తే వాటిని రద్దుచేయాలని ప్రత్తిపాటి అభిషేక్ చక్రవర్తికి సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్... వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా : దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహనరంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. రంగా జయంతిని పురస్కరించుకొని పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్దనున్న రంగా విగ్రహానికి చైర్మన్ దేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ... రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడు అని కొనియాడారు.ఆయన చివరి శ్వాస వరకు పేదలకి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. రంగా ఆశయాల సాధనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. అందుకే కులమతాలకు అతీతంగా అందరి మనసుల్లో రంగా నిలిచిపోయారని కొనియాడారు. తరంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి నిలిచి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వేణు,యర్రగోపు నాగేశ్వరావు,యడ్ల నాగమల్లేశ్వరావు, ఇర్రి సాయి, తోట అక్కి, కోగలని సుబ్బారావు, అల్లం బాజీ, రాగం సదాశివరావు, పొన్నెగంటి శ్రీను, మానస ప్రభు, చెన్నంశెట్టి చక్రపాణి, జెడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలకు పొన్నూరులో తావులేదు

**●శవ రాజకీయాలకు ఆద్యులు వైసీపీ నేతలే**

పొన్నూరు (చైతన్యరథం): యాదృచ్ఛికంగా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడికి రాజకీయరంగు పులిమి శవరాజకాలు చేస్తున్న వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని పొన్నూరు పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2019 వైసీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మొట్టమొదటి రాజకీయ దాడి జరిగింది పొన్నూరు మండలంలోని మన్నవ గ్రామంలోనే అని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పటి ఏఎంసీ వైస్ చైర్మన్, ప్రస్తుత ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావుని వైసీపీ గుండాలు మూడు బృందాలుగా ఏర్పడి పొలం వెళ్లి వస్తున్న బాబురావుని దారికాచి హతమార్చడానికి పథకం రచించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

# మామిడి రైతుకు ఊపిరి పోసిన చంద్రన్న

## కిలో మామిడికి రూ.4 సబ్సిడీ, రూ.12కి ప్రభుత్వ కొనుగోళ్ళు ప్రారంభం, సీఎం నిర్ణయం పట్ల మంత్రి మండిపల్లి హర్షం

రాయచోటి, (చైతన్యరథం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ నమ్ముతారని, ఆయన మార్గదర్శకత్వంలోనే మామిడి రైతులను గౌరవించి, ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం చురుకుగా స్పందించిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరితో, నష్టాల్లో ముంచిన వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి ప్రభుత్వం ఒక్కొక్క రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తుందని మంత్రి తెలిపారు. వ్యాపార దళాల ఒత్తిళ్లను లెక్కచేయకుండా, రైతుల ధాన్యానికి, పంటలకు, ఇప్పుడు



మామిడి పంటకు అండగా నిలబడిన చంద్రబాబు నాయుడు పరిపాలనను మంత్రి ప్రశంసించారు. ఈ సంవత్సరం తోతాపురి మామిడి ఉత్పత్తి భారీగా ఉండటంతో ధరలు క్షీణించాయన్నారు. దీని వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంక్షోభ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ప్రభుత్వం తక్షణమే ముందడుగు వేసిందన్నారు. ప్రతి కిలో మామిడికి రూ.4 సబ్సిడీ అందిస్తూ, రూ.12కి ప్రభుత్వ కొనుగోళ్లను ప్రారంభించిందన్నారు. ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు పక్షపాత పాలనకు చక్కటి ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు.¯ ౖంతు కష్టాన్ని తెలియని వైసీపీ వారికి చేసే విమర్శించే అర్హత లేదని ఎద్దేవా చేశారు. రైతు కుటుంబం నుండి వచ్చినవాడిగా రైతుల నాడి తెలుసుకునే నాయకుడు చంద్రబాబు నాయుడుగారే అని స్పష్టం చేశారు. పంటల అంచనా నుండి కొనుగోలు వరకు వ్యవస్థీకృత విధానాలతో రైతును కేంద్ర బిందువుగా చూసే ఈ ప్రభుత్వం, భవిష్యత్తులో మరిన్ని మద్దతు చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. అన్నదాత ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతు జీవితానికి వెలుగుదారులు ఖాయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.



# తంగిరాలపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు

## పాల్గొన్న ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

పెద్దారవీడు మండలం తంగిరాలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్సన్‌బాబు, పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



ఒంగోలు: నగరంలోని 43వ డివిజన్ లోని శ్రీరాంకాలనీ సంగం కాలనీ వద్ద నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు



# కొలిమిగుండ్లలో సుపరిపాలనలో తొలి అడుగు

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

కొలిమిగుండ్ల, (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులున్నా... సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా నేడు కొలిమిగుండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారన్నారు. గత వైసీపీ విధ్వంస పాలనకు.. నేటి సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలనకు ఉన్న వ్యత్యాసం... రాష్ట్రంలో రోడ్లలో వచ్చిన మార్పు చూస్తే అర్థమవుతుందన్నారు. గత 5 ఏళ్ల గుంతల, గోతులతో నరకప్రాయంగా మారిన రోడ్లకు ఒక్క ఏడాదిలో చెక్ పెట్టగామన్నారు.వైసీపీ నేతలు రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు.ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోతే, అసెంబ్లీకి రాకుండా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు గురించి, కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు ఎంత మాత్రం లేదన్నారు. అమరావతిని అనాథగా చేస్తే, తాము అభివృద్ధిలో పరిగెత్తిస్తూ గర్వంగా చెప్పుకునే విధంగా చేస్తున్నామన్నారు. పోలవరాన్ని పక్కన పెడితే, నేడు పరుగులు పెట్టిస్తున్నామన్నారు.




ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి, పోలవరం నీటిని రాయలసీమకు తీసుకువస్తున్నామని అన్నీ సవ్యంగా సాగితే రతనాల సీమగా మారుతుందని అన్నారు. గతంలో రోడ్లపై బయటకు వెళ్లాలంటే, భయపడే పరిస్థితిలో ఆ శాఖకు మంత్రిగా రూ. 1060 కోట్లతో రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దానన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో చేసిన అభివృద్ధిని.. మేము కేవలం ఒక్క ఈ ఏడాదిలోనే అధిగమించి పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు. నాడు మీరు విధ్వంస పాలన చేస్తే.. నేడు మేము వికాసంతో కూడిన పాలన అందిస్తున్నామన్నారు. నాడు పరిశ్రమలు పారిపోతే, నేడు పరిశ్రమలు రాష్ట్రానికి పరుగెత్తికొస్తున్నాయన్నారు. చంద్రబాబు అనే బ్రాండ్ వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలకు తిరిగి పూర్వవైభవం తీసుకొచ్చామన్నారు. కొలిమిగుండ్ల మండలంలో కేవలం ఒక్క ఏడాదిలో.. మీరు ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని మించి రూ. 1.45 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం.. వైసిపి పాలనలో దోచుకున్న వాళ్లే నేడు విమర్శలు చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీ సర్పంచులకు సైతం సహకరిస్తున్నామన్నారు. కక్షలకు కార్పణ్యాలకు చోటు లేదన్నారు. శనివారం తన పుట్టినరోజును పురస్కరించుకుని ఎవరు కష్టపడి బనగానపల్లె రావద్దని కోరుతున్నానన్నారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, కేకులు, బొకేలు, పూలదండలు వంటి అనవసరపు ఖర్చులు చేసి జేబులు గుల్ల చేసుకోవద్దని మనవి చేస్తున్నానన్నారు. తప్పుగా భావించవద్దని మీ గుండెల్లో నాపై ఉన్న అభిమానం చాలని అన్నారు. సాధ్యమైతే మీరు కూడా మొక్కలు నాటి పర్యావరణానికి అనుకూల విధానంలో ముందుకు సాగండని పిలుపునిచ్చారు.

# ఆదూరుపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు

## ఇంటింటికీ మంత్రి ఆనం అనుచరులు

చేజెర్ల, (చైతన్యరథం): రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు కిమ్స్ డైరెక్టర్ తాళ్ళూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి కాకివాయి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలం ప్రభుత్వ పనితీరు వివరించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ క్లస్టర్ ఇంచార్జ్ నల్లబోతు శివకృష్ణ ,టీడీపీ సీనియర్ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు, గోనుగుంట రాంబాబు,భారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు, కొమ్మి సుబ్బానాయుడు, ఉగ్గుమూడి వెంకటేశ్వర్లు,కమ్మ బాబు,పఠాన్ షాన్వాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నినాదం..సంక్షేమం విధానం..!

## సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వరికుంటపాడు, (చైతన్యరథం): పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం కాకోల్లువారి పల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. స్థానిక



నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఎక్కడికెళ్ళినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఆర్ధిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. స్థానిక నాయకులు ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మండల, గ్రామ కూటమి నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ల కోసమే జగన్ చిత్తూరు పర్యటన

## రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

రాజంపేట, (చైతన్యరథం): మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఫ్యాక్టరీలు కొనుగోలు చేయాల్సిన ధరలు 8 రూపాయలుగా, అలాగే ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ నాలుగు రూపాయలతో కలిపి 12 రూపాయలుగా అందిస్తుంటే, తప్పుడు ఆలోచనలతో జిత్తుల మారి వేషాలతో సిండికేట్లతో రైతులను దోచుకుంటున్న వారికి అండగా నిలిచేందుకు జగన్ రెడ్డి చిత్తూరు పర్యటన చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మామిడి దిగుబడి అయిందని, ఎగుమతులు లేక గత ఏడాది 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పల్ప్ మిగిలిపోయిందని, ముందే గ్రహించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందన్నారు. మెరుగైన రేట్లు కల్పిస్తుంటే వైసీపీ నాయకులకు అంశాలలో నడుస్తున్న అనేక ఫ్యాక్టరీలు సిండికేట్‌గా రైతులను దోచుకునే సిండికేట్లకు మద్దతు పలికేందుకు జగన్ రెడ్డి చిత్తూరు జిల్లా పర్యటన



చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, కోటయ్య నాయుడు, కళాధర్, పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రవి నాయుడు, సురేంద్ర పాల్గొన్నారు.

# ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు

**రాజధాని, పోలవరం పనులను గాలికొదిలేసిన వైసీపీ, ఇంటింటికీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర**

**పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి, మాజీమం,త్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి**

కొత్త చెరువు, (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. కొత్తచెరువు మండలం మరుకుంటపల్లి పంచాయతీలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. 2019 నుంచి 2004 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అంజనప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. మరకుంటపల్లి నుంచి పోతులకుంట గ్రామానికి వెళ్తున్న దారిలో పొలంలో కూలీలతోపాటు కలుపు తీసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి , పోతుల ఉంటా మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, సామకోటి ఆదినారాయణ, సురేష్, సుధాకర్, బండ్లపల్లి సర్పంచ్ రవి, లోకేశ్ భాగ్య, అనిల్ కుమార్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మత్స్యకారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం మని మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ మండలం గొల్లపల్లి రిజర్వాయర్ లోకి 20 లక్షల చేప పిల్లలను వదిలారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులు కుటుంబీకుల జీవనోపాధికి అండగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు .గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల వృత్తి పట్ల నిర్లక్ష్యం చేసిందన్నారు. చేపలు పట్టే వలలు, చిన్నపాటి పడవలు, ఇతర పనిముట్లను రాయితీ కింద వైసీపీ ప్రభుత్వం అందజేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం జాలర్ల ను ఆదుకుంటుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గొల్లపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.



### ఇది తొలి అడుగు మాత్రమే : ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి, (చైతన్యరథం): ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో మొత్తం 98శాతం మంది కూటమి పాలన చాలా బాగుందని చెప్పగా.. ఒకరిద్దరు మాత్రం ఫర్వాలేదు అని చెప్పారు. దీనికి గల కారణాలను కూడా ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. తమకు గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారన్నారు. రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌కు .50లక్షల నిధులతో మరమ్మతులు చేయించి స్థానిక నేతలు, అధికారులతో కలసి ప్రారంభించారు.



## శుంకాలు వసూలు చేస్తే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం

### ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): నియోజకవర్గ ఆటో డ్రైవర్లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పోలీస్ శాఖ తో మాట్లాడి సమస్య లేకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఆటో మీద పోలీసులు ప్రతి ఆటోకు ఇచ్చిన సీరియల్ నంబరును ఆటో మీద ముద్రించుకోవాలని ఆటో ఎక్కిన ప్యాసింజర్లను జాగ్రత్తగా గమ్యస్థానానికి చేరవేయాలని అవాంఛనీయ ఘటనల జోలికి ఆటో డ్రైవర్లు వెళ్ళకూడదని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లు కర్ణాటక మద్యం తరలించడం గాని తరలించే వారిని చూసినా పేకాట శిబిరాలను చూసిన మాకు ఎస్ఎంఎస్ చేయాలని సూచించారు. ఆటో నడిపేటప్పుడు దుసురుగా ప్రవర్తించడంఎ అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం జరగకూడదన్నారు. ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోళ్ళ, ఆగళి, గుడిబండ, అమరాపురం, మండల కేంద్రంలో ఆటోలకు సుంకాలు వసూలు చేస్తున్న విషయం ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్సీ దృష్టికి రావడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి రేపటి నుంచి సుంకాలు లేకుండా ఆటో తోలుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఒకవేళ ఎవరైనా సుంకాలు వసూలు చేస్తే, ఫోన్ ద్వారా ఎస్ఎంఎస్ చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు, కౌన్సిలర్లు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.






ధర్మవరం నియోజకవర్గం, ధర్మవరంరూరల్ మండలం సుబ్బారావు పేట పంచాయి తీలో,రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గంలోని బిజినవేముల గ్రామంలో ఎంపీ బైరెడ్డి శబరి పర్యటించారు. 9,10 బూతులలో, పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలోని 237, 238 బూతుల్లో దాదాపుగా 300 ఇళ్ళకు వెళ్లి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరిస్తూ చంద్రన్న అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉన్నామని ప్రజలు చెప్పడం సంతోషకరమన్నారు.



పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం మరకుంటపల్లి గ్రామంలో, గ్రామంలో పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి 10 లక్షల రూపాయల కమ్యూనిటీ భవన నిర్మాణానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కల్వకుంట అంజనప్ప భూమి పూజ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యకమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి వివరించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





## అక్కడా నరేంద్ర మోదీ నామస్మరణే..!

### ట్రినిడాడ్ ప్రధాని నోట ప్రధాని రాసిన కవిత

భారత ప్రధాని నరేంద్రమోదీ కరీబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తున్నారు. మోదీ ఆ దేశంలో దిగిన వెంటనే అపూర్వ స్వాగతం లభించింది. ట్రినిడాడ్ ప్రధాని కమా ప్రసాద్ బిసెస్సార్ విమానాశ్రయానికి వచ్చి స్వాగతించారు. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.

ట్రినిడాడ్ ప్రధాని నోట నరేంద్రమోదీ రాసిన కవిత వినిపించింది. (ఈ కళ్ళు ఎంతో అదృష్టం చేసుకున్నాయనే అర్థంలో) గుజరాతీ భాషలో మోదీ రాసిన పుస్తకంలోని కవితను ఆమె ప్రస్తావించారు. తన ప్రయాణంలోని జ్ఞాపకాలు, పోరాటాలను మన ప్రధాని ఆ కవితలో పొందుపర్చారు. దానిని ట్రినిడాడ్ ప్రధాని వినిపించడం అక్కడున్నవారిని ఆశ్చర్యపరిచింది. ఇక, ఈ దేశంలో భారత సంతతికి చెందిన ప్రజలు 40శాతం మంది ఉన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారి ఆహారం, సంగీతం, బాషల్లో ఇప్పటికీ స్పష్టంగా కన్పిస్తాయి.

అంతకుముందు ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రధానమంత్రి కమాను బీహార్‌కు ముద్దుబిడ్డగా పేర్కొన్నారు. కమా పూర్వీకులు బీహార్లోని బక్సర్‌కు చెందినవారని తెలిపారు. అక్కడి ప్రజలు ఆమెను బీహార్ కుమార్తెగా భావిస్తారన్నారు. ఆ రాష్ట్ర వారసత్వం ప్రపంచానికే గర్వకారణమన్నారు. శతాబ్దాలుగా వివిధ రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య బలమైన స్నేహం ఉందన్నారు. ట్రినిడాడ్‌లోని పలు వీధులకు బనారస్, పట్నా, కోల్కతా, ఢిల్లీ వంటి పేర్లు ఉన్నాయన్నారు.

### మా నిబద్ధతకు నిదర్శనం

## ఆపరేషన్ సిందూర్

### హోం మంత్రి అమిత్ షా వెల్లడి



దేశ సార్వభౌమాధికార రక్షణకు ప్రభుత్వం, సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పేందుకు ఆపరేషన్ సిందూర్ అద్భుతమైన ఉదాహరణ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. పూణేలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని అభిష్కరించారు..అనంతరం జరిగిన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ "పేష్వా బాజీరావు స్మారకానికి ఎన్డీఏనే అత్యంత అనువైన ప్రదేశమన్నారు. ఇక్కడే మన సైనిక నాయకత్వం శిక్షణ పొందుతోందన్నారు. మన స్వాతంత్ర్య సంగ్రామం శివాజీ మహారాజ్ నుంచే మొదలయిందని, పీష్వాలు దానిని మరో 100 ఏళ్లు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. అదే జరగకపోతే భారతదేశ ప్రాథమిక నిర్మాణం నిలిచిపోయేదని పేర్కొన్నారు. బాజీరావు తన 40 ఏళ్ల జీవితంలో ఎవరికీ సాధ్యం కాని రీతిలో చరిత్ర సృష్టించారన్నారు. ఈ పర్యటనలో అమిత్ షా నగరంలోని జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను ప్రారంభించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని తొమ్మిది టెర్రరిస్టు క్యాంపులపై భారత్ విరుచుకుపడి ధ్వంసం చేసింది. అనంతరం ఐదు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలను భారత్ నాశనం చేసిన విషయం తెలిసిందే.

### సీఎం పదవిపై కోరిక సజీవం..

# అధిష్టానం ఆదేశం శిరోధార్యం

### కర్ణాటక డీసీఎం డీకే అంతరంగం

సీఎం పదవిపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కోరిక సజీవంగానే ఉంది. అయితే ఆయన అధిష్టానం మాట జవదాట లేకపోతున్నారు. తన అంతర్యాన్ని ఎప్పటికప్పుడు బయట పెడుతూనే ఉన్నారు. అధిష్టానం మాత్రం ఆయనతో దోబూచులాడుతోంది. దీనితో సీఎం సిద్ధరామయ్య కూడా తానే సీఎంనని పదే పదే చెప్పుకోవాల్సి వస్తోంది. కర్ణాటక రాజకీయాల్లో సీఎం మార్పుపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ అధిష్టానం బుజ్జగింపులతో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్ సర్దుకుపోవడంతో ప్రస్తుతానికి సమస్య తీరిపోయింది. అయితే సీఎం కావాలన్న తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డీకే తాజాగా వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ఆకాంక్షలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ప్రయత్నాలు ఫలించకపోయినా... నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరక్కుండాపోదు. అయితే రాజకీయాల గురించి చర్చించే సందర్భం ఇది కాదు. రాష్ట్రానికి మంచి జరగాలి' అంటూ తన ఆకాంక్షలను నేరుగా బయట పెట్టకుండా డీకే



సమాధానం చెప్పారు. మల్లికార్జున ఖర్గే తమకు జాతీయ అధ్యక్షుడని, ఆయన సూచనల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు.

ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ... మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందన్నారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, ఐదేళ్లు తానే కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టంచేయడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది. ఆ సమయంలో డీకే ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. "అయన(సీఎం)కు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్టానం ఏం చెబితే అది చేయాలి" అని మీడియాతో చెప్పిన సంగతి తెలిసిందే.

2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్లు ఒక్కొక్కరూ రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా. అంగీకారానికి వచ్చారని వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెర పైకి వస్తున్నాయి. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని డీకే బహిరంగంగానే చెప్పిన సంగతి తెలిసిందే.

# ప్రకృతి విలయతాండవం

### విలవిల్లాడుతన్న హిమాచల్ ప్రదేశ్

### 63 మంది మృతి

భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో హిమాచల్ ప్రదేశ్ కొన్ని రోజులుగా అల్లాడుతోంది. ఈ వరదల కారణంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 63 మంది మరణించగా.. అనేకమంది గల్లంతయ్యారు. ఈనెల 7 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

వరదల కారణంగా ఇప్పటి వరకు దాదాపు రూ.400 కోట్లు నష్టం వాటిల్లిందని రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ అధికారులు తెలిపారు అయితే, వాస్తవంగా ఇదింకా ఎక్కువగా ఉండవచ్చన్నారు.. వర్ష బీభత్సంతో 63 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వారిలో ఎక్కువగా మండి జిల్లా నుంచి 17 మంది.కాంగ్రాలో 13మంది, చంబాలో అరుగురు, సిమ్లాలో ఐదుగురు ఉన్నట్లు తెలిపారు. ఈ వరద బీభత్సం మండిలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడి తునాగ్, బాగ్సాయెద్‌లో పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. ఈ జిల్లా నుంచే దాదాపు 40 మంది ఆచూకీ గల్లంతయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా





100 మందికి పైగా గాయపడ్డారు. వరదల కారణంగా వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయని, 14 వంతెనలు కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. ఇక, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో వేల మంది ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు కూడా విరిగిపడుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వంతెనలు కూలిపోవడంతో పాటు పలుచోట్ల రోడ్లు ధ్వంసం అవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వరదల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# చైనా దురంతాల ప్రయోగశాల పాకిస్తాన్

### సరిహద్దుల్లో ముగ్గురు శత్రువులు

### భారత ఆర్మీ కీలక వ్యాఖ్యలు

పాకిస్థాన్–చైనా బంధంపై భారత ఆర్మీ కీలక వ్యాఖ్యలు చేసింది. దాయాదికి చెందిన 81 శాతం మిలిటరీ హార్డ్వేర్ డ్రాగన్‌కు చెందినదేనని వెల్లడించింది.

అలాగే తన సైనిక సామర్థ్యాన్ని పరీక్షించుకోవడానికి పాక్‌ను చైనా ఒక ప్రయోగశాలగా ఉపయోగించుకుంటోందని పేర్కొంది. ఇటీవల పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో నెలకొన్న పరిణామాలపై డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు.

"సాంకేతికత, నిఘా ఆధారంగా చాలా డేటా సేకరించాం. దాని ద్వారా ఆపరేషను ప్లానింగ్



చేశాం. మొత్తం 21 లక్ష్యాలను గుర్తించాం. వాటిలో తొమ్మిదింటిని టార్గెట్ చేయడం సరైందని భావించాం. చివరి నిమిషంలోనే ఆ నిర్ణయం తీసుకున్నాం. మన సరిహద్దుల్లో ఇద్దరు శత్రువులున్నారు. వాస్తవంగా చెప్పాలంటే ముగ్గురు ఉన్నారు.

అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలుగా సహాయం అందుతోంది. పాక్‌కు చెందిన 81 శాతం మిలిటరీ హార్డ్వేర్ చైనా నుంచి అందినదే. తన మిలిటరీ సాంకేతికతను పరీక్షించుకోవడానికి పాకిస్తాన్‌ను లేబొరేటరీగా ఉపయోగించుకుంటోంది. తుర్కియే నుంచి కూడా దాయాదికి మద్దతు అందింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత నాలుగురోజుల పాటు భారత్–పాక్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ సమయంలో డీజీఎంఓ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్) స్థాయి చర్చలు జరుగుతున్నప్పుడు.. భారత్ దాడికి అనుసరిస్తున్న పద్ధతులు, ఎత్తుగడల సమాచారం ఎప్పటికప్పుడు బీజింగ్ నుంచి ఇస్లామాబాద్‌కు చేరింది" అని సింగ్ వెల్లడించారు.

# హిమగిరుల్లో రెడ్ స్ప్రైట్స్

## ఆస్ట్రో ఫొటోగ్రాఫర్లకు దొరికిన విచిత్ర కాంతిరేఖలు



హిమాలయాల్లో దర్శనమిచ్చిన విచిత్ర కాంతి రేఖలివి. దక్షిణ టిబెట్ వద్ద ప్యూమోయంగ్చు సరస్సు సమీపంలో మే 19న దాదాపు 105 ఎత్తైన దీప స్తంభాల్లా ఈ రేఖలు అగుపించాయట. ఔత్సాహిక ఆస్ట్రో ఫొటోగ్రాఫర్లు ఏంజెల్, యాన్, సుచాంగ్‌లు వీటిని కెమెరాల్లో బంధించినట్టు స్ప్రింగ్ నేచర్ పత్రిక ప్రచురించింది. వీటిని 'రెడ్ స్ప్రైట్స్' అంటున్నారు. వీటితో పాటు ఘోస్ట్ స్పిరిట్‌గా అభివర్ణించే.. నాలుగు విచిత్రమైన ఆకుపచ్చ రంగు కాంతులనూ బంధించారట. ఎత్తైన ప్రదేశాల్లో వచ్చే మెరుపులను ఇలావ్యవహరిస్తారు. ఇక తాజాగా వైరలైన చిత్రాలు దక్షిణాసియాలో వచ్చిన తుపాన్లలో అత్యధికంగా రెడ్ సైట్స్ కనిపించిన ఘటనలోనివిగా యూనివర్శిటీ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆఫ్ చైనా పరిశోధకులు తేల్చారు. 'రెడ్ సైట్స్' భూమికి దాదాపు 40నుంచి 50 మైళ్ల ఎత్తులో ఏర్పడతాయి. ఇవి సాధారణ మెరుపుల్లా కాకుండా.. జెల్లీఫిష్ ఆకారంలో ఎరుపురంగులో తళుక్కుమంటాయి. కొన్నిసార్లు నీలిరంగులో దర్శనమిస్తాయి.

### ఎందుకు ఇలా..

మేఘంపైనుంచి బలమైన మెరుపులు నేలను తాకినప్పుడు రెడ్ స్ప్రైట్స్ ఏర్పడతాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. గంగా పరీవాహక మైదాన ప్రాంతాల నుంచి టిబెట్ పీఠభూమి వరకు వ్యాపించిన 2,00,000 చదరపు కిలోమీటర్ల మేరలో పుట్టుకొచ్చే మేసోస్కేల్ కన్వెక్టివ్ కాంప్లెక్స్‌గా వ్యవహరించే తుపాన్లలో ఇలాంటివి కనిపిస్తాయి. వీటిలో అత్యధికంగా ప్లస్ 50 కిలో ఆంపియర్స్ విద్యుత్తు ప్రవహిస్తుంది. హిమాలయాల్లో వచ్చే తుపాన్లు కూడా ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన ఎగువ వాతావరణ మెరుపులను సృష్టించగలవని ఈ పరిశోధన తేల్చింది. వీటి కారణంగా ఆయా ప్రదేశాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉండే ప్రభావాలను అంచనా వేయడానికి మార్గం సుగమం చేసింది.

# ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం కోత

## ఉన్నవన్నీ బైడెనే ఊడ్చిపెట్టేశారన్న ట్రంప్



రష్యాతో యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు ఆయుధ సాయం చేస్తున్న వాషింగ్టన్.. తాజాగా కొన్నిరకాల ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు ఇటీవల వెల్లడించింది. సొంత ఆయుధ నిల్వలను సమీక్షించిన అనంతరం అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెంటగాన్ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.జో బైడెన్ పాలనా కాలంలో దేశం గురించి ఆలోచించకుండా ఉక్రెయిన్‌కు విపరీతంగా ఆయుధాలు అందజేసి దేశాన్ని ఖాళీ చేశారని ఆరోపించారు. దేశ భద్రతకు సరిపడా ఆయుధాలు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని..అందువల్లే కీవ్‌కు అందించాల్సిన ఆయుధ సామగ్రిపై కోతవిధించామన్నారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలిచ్చేందుకు గత బైడెన్ ప్రభుత్వం అంగీకరించిందని.. అయితే, తమ ఆయుధ నిల్వలను సమీక్షించాక..కీవ్‌కు ఇస్తామన్నఆయుధాల నిల్వలు తక్కువగా ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆయుధ కొరత ఏర్పడుతుందని అధికారులు ఆందోళన వ్యక్తంచేయడంతో ఉక్రెయిన్‌కు పంపాల్సినపెండింగ్ షిప్‌మెంట్లను పంపించొద్దని నిర్ణయించామన్నారు. ఆయుధాల వివరాలు మాత్రం వెల్లడించలేదు.

జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధ, సైనిక సహాయాన్ని అందించింది. ఆయనపదవినుంచి వైదొలగడానికి ముందు కూడా ఉక్రెయిన్‌కు పెద్దమొత్తంలో ఆర్థిక, ఆయుధసాయం చేస్తామని ప్రకటించారు. ఈ ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికీ అమెరికా నుంచి కీవుకు అనుమతులు లభించాయి.ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కూడా కీవు ఆయుధ సహాయాన్ని కొనసాగించారు. 2022 ఫిబ్రవరిలో రష్యాతో పోరు ప్రారంభమైన నాటినుంచి అమెరికా ఇప్పటివరకు కీవ్‌కు 66 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ, సైనిక సాయాన్ని అందజేసింది.

# టిబెట్‌పై భారత్ జోక్యం తగదు

## దలైలామా వారసుడి ఎంపికపై చైనా హెచ్చరిక

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపికపై నిర్ణయం తీసుకునే హక్కు ఆయనకే ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై స్పందించిన చైనా.. టిబెట్ విషయాల్లో భారత్ జోక్యం చేసుకోవడం తగదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేసింది.

అంతకుముందు ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ పరిధిలోనో ఉందన్నారు. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడానికి టిబెట్ అంశాన్ని వాడుకోవడం భారత్ ఆపివేయాలని ఆశిస్తున్నామని పేర్కొంది. దలైలామా వారసుడిని ఆమోదించే హక్కుతమకు వారసత్వంగా కొనసాగుతోందని తెలిపింది.



మరోవైపు తన వారసత్వంపై లామా టెంజిన్ గ్యాట్సో (14వ దలైలామా) ఇటీవల స్పందిస్తూ.. తన మరణాంతరం ఇది కొనసాగుతుందని ప్రకటించారు. భవిష్యత్తు గురువును (పునర్జన్మ పొందిన బాలుడిని) గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చిచెప్పారు. అయినా చైనా మాత్రం తన మొండి వాదనను కొనసాగిస్తూనే ఉంది.

# నిషేధిత రసాయన దాడులకు దిగిన రష్యా

## నెదర్లాండ్స్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ వెల్లడి



సుదీర్ఘ ఘర్షణల నేపథ్యంలో ఉక్రెయిన్‌పై పట్టు సాధించేందుకు రష్యా ఆ దేశంపై నిషేధిత రసాయన ఆయుధాలను ప్రయోగించినట్టు నెదర్లాండ్స్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ వెల్లడించిన విషయాలు ప్రస్తుతం ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఈ రసాయన ఆయుధాల వాడకానికి సంబంధించిన ఆధారాలను ది హేగ్, డచ్ నిఘా సంస్థలు సేకరించాయి. కీవ్ సైనికులను ఉక్కిరిబిక్కిరి చేసి చంపేందుకు మాస్కో వీటిని ఉపయోగిస్తుందని డచ్ రక్షణ మంత్రి రూబెన్ బ్రెకెల్‌మాన్స్ రాయిటర్స్‌తో పేర్కొన్నారు. ఈనేపథ్యంలో మాస్కోపై కఠిన ఆంక్షలు విధించాలని రూబెన్ పిలుపునిచ్చారు. ఈ రసాయన ఆయుధాలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి ప్రపంచయుద్ధంలో జర్మనీ మొదట ఉపయోగించిన క్లోరోపిక్రిన్‌ను రష్యా ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. డచ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధిపతి పీటర్ రీసింక్ మాట్లాడుతూ.. తమకొచ్చిన నిఘా సమాచారం ప్రకారం నిర్వహించిన సొంత దర్యాప్తులో ఈ విషయాలు వెల్లడైనట్లు తెలిపారు.

ఈ రసాయన ఆయుధాల కారణంగా ఉక్రెయిన్‌లో ముగ్గురు మరణించారని రూబెన్ ఆరోపించారు. 2,500మంది వరకు గాయపడ్డారని ఆదేశ ఆరోగ్యశాఖ అధికారులు నివేదికలో తేలిందన్నారు. రష్యా ఈ రసాయన ఆయుధాలను విపరీతంగా ఉపయోగించడం ఉక్రెయిన్‌తోపాటు ఇతర దేశాలకు హానికరమేనన్నారు. ఈక్రమంలో ఆ దేశంపై మరింత ఒత్తిడి తెచ్చి, పలు ఆంక్షలు విధించాలన్నారు. ఇంటెలిజెన్స్ తాజా నివేదికను డచ్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

గతేడాది తొలిసారిగా అమెరికా ఇలాంటి ఆరోపణలే చేసింది. ఉక్రెయిన్‌పై పైచేయి సాధించేందుకు రష్యా ఈ క్లోరోపిక్రిన్‌ను ఉపయోగిస్తుందని పేర్కొంది. అయితే, అప్పుడు మాస్కో వీటిని ఖండించింది. తాజా నివేదికలపై రష్యా రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. తాము ఇలాంటి ఆయుధాలు ఏమీ ఉపయోగించలేదని, ఉక్రెయినే ఇలాంటివి చేస్తుందని ఆరోపించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జఖరోవా మాట్లాడుతూ.. ఫెడరల్ సెక్యూరిటీ అధికారులు ఉక్రెయిన్‌కు తూర్పువైపున ఈ క్లోరోపిక్రిన్ కలిగిన పేలుడు పరికరాల నిల్వలను కనుగొన్నట్టు తెలిపారు. కాగా, ఈ రసాయన వాడకానికి రష్యా ఏజెంట్లను వినియోగిస్తున్నట్లుతెలుస్తోంది. ఈ ఆయుధాలకు భారీగా పెట్టుబడులు పెట్టడంతోపాటు కొత్త శాస్త్రవేత్తలను కూడా నియమిస్తున్నట్లు సమాచారం.

# మూడో బిడ్డకు రూ.12 లక్షలు..

## జనాభా వృద్ధి కోసం చైనా ప్రోత్సాహకాలు

జనాభా సంక్షోభాన్ని అధిగమించేందుకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్న చైనా.. మరో భారీ నగదు ప్రోత్సాహక కార్యక్రమాన్ని త్వరలో అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఈ ఏడాది జనవరి 1నుంచి పుట్టిన ఒక్కో బిడ్డకు ఏడాదికి రూ.42 వేలు ఇవ్వాలని, చిన్నారికి మూడేళ్లు వచ్చేవరకు దీన్నికొనసాగించే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే, చైనాలోని హోహోట్,టియాన్మెన్ వంటి నగరాల్లో ముగ్గురు, అంతకంటే ఎక్కువ సంతానం ఉన్న కుటుంబాలకు రూ.లక్షల నగదు, ఇతర ప్రోత్సాహకాలు అందించే పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయి. ఒకే బిడ్డ విధానాన్ని అనేక దశాబ్దాల పాటు అమలు చేసిన చైనా.. 2016 జనవరి 1తో దానికి స్వస్తి పలికింది. అయినప్పటికీ పిల్లల్ని కనేందుకు చైనీయులు ముందుకు రావడంలేదట. దీంతో అక్కడ సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గుతోంది. వివాహాల రేట్లు కూడా రికార్డు స్థాయిలో పడిపోవడంతో రానున్న రోజుల్లోనూ జనాభా సంఖ్య పెరగడం



కష్టంగానే కనిపిస్తోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న చైనా ప్రభుత్వం ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు అనేక చర్యలు చేపడుతోంది.

### మూడో బిడ్డకు రూ.12 లక్షలు..

సంతానోత్పత్తిపై దృష్టిపెట్టిన చైనాలోని పలు స్థానిక ప్రభుత్వాలు.. దంపతులకు నగదు, గృహ వసతివంటి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. ఇన్నర్ మంగోలియాలోని హోహోట్ నగరం.. తొలి సంతానానికి 10 వేల యువాన్ల నగదు ఇచ్చే పథకాన్ని అమలు చేస్తోంది. రెండో బిడ్డకు 50వేల యువాన్లు (ఏడాదికి పదివేల చొప్పున ఐదేళ్లు), మూడో బిడ్డకు లక్ష యువాన్లు (ఏడాదికి పదివేల చొప్పున పదేళ్లు) నగదు అందిస్తోంది. అదనంగా మెడికల్ ఇన్స్యూరెన్స్, ఫ్రీ హెల్త్ చెకప్‌తోపాటు ఏడాదిపాటు ఉచితంగా ఓ కప్పు పాలు కూడా అందించే కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చి 1నుంచి అమలు చేస్తోంది.

### నగదుతోపాటు గృహ సబ్సిడీ..

సెంట్రల్ చైనాలోని టియాన్మెన్ కూడా ఎక్కువమంది బిడ్డల్ని కనే దంపతులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తోంది. రెండో బిడ్డకు జన్మనిచ్చే తల్లులకు 6500 యువాన్లు అందించడంతోపాటు చిన్నారి మూడేళ్లు వచ్చే వరకు నెలకు 800 యువాన్లను ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. అదే మూడో బిడ్డ పుడితే నెలకు వెయ్యి యువాన్లు అందిస్తోంది. వీటితోపాటు గృహవసతి కోసం 18 వేల యువాన్ల సబ్సిడీ, ఉచిత హెల్త్ చెకప్లవంటి అనేక ప్రయోజనాలను చేకూరుస్తోంది. ఇలా ప్రభుత్వ పథకాల ప్రభావంతో అక్కడ గతేడాదిలో జననాల రేటు 17శాతం పెరిగినట్లు అధికారిక నివేదికలు వెల్లడించాయి.

# ఆ కథలో వేరే పాత్రలు చేయలేను



రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' ధారావాహికలో సీతగా నటించి, ప్రేక్షకుల మదిలో ఇప్పటికీ అదే అభిమానాన్ని నిలుపుకున్నారు అలనాటి నటి దీపికా చిఖాలియా. తాజాగా బాలీవుడ్‌లో సిద్ధమవుతున్న 'రామాయణ' కోసం దీపికను సంప్రదించారంటూ వస్తోన్న వార్తలపై ఆమె స్పందించారు. "ఆ చిత్ర బృందంలోని వారెవరూ నన్ను సంప్రదించలేదు" అని స్పష్టతనిచ్చారు. "ఒక్కసారి రామాయణంలో సీతగా నటించిన తర్వాత.. ఆ కథలో వేరే పాత్రలేవీ పోషించలేను. చేయగలనో, లేదో కూడా కచ్చితంగా చెప్పలేను. మహాభారతం, శివపురాణంలో ఏదైనా అవకాశం వస్తే ఆలోచిస్తాను" అన్నారు. గతంలోనూ దీపిక ఈ విషయం గురించి మాట్లాడారు. కొన్ని సీరియల్స్‌లో కౌసల్య పాత్ర కోసం మేకర్స్ సంప్రదించారని.. అంగీకరించాలో, లేదో తెలియక గందరగోళానికి గురయ్యానని తెలిపారు. బాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా 'రామాయణ' రూపొందుతోంది. తాజాగా ఇందులోని పాత్రల్లోని నటీనటులను పరిచయం చేస్తూ గ్లింప్స్‌ను విడుదల చేశారు. రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీడియోల్ కనిపించనున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తోన్న ఈ ప్రాజెక్టు తొలి భాగం 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరిట వచ్చే ఏడాది దీపావళికి రానుంది.

# అర్జున్ దాస్.. ఫెయిల్యూర్ టు సక్సెస్ వాయిస్



అర్జున్ దాస్. సినిమా ఇండస్ట్రీలో ఫెయిల్యూర్ నుంచి సక్సెస్‌వైపు అడుగులేస్తున్న చాలామందిలాగే ఇతనూ ఒకడు. ఏ గొంతైతే ఇండస్ట్రీకి పనికిరాదన్నారో.. అదే బేస్ గొంతు ఇప్పుడతనికి అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా తెచ్చిపెడుతుంది. గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' నుంచి నిన్న విడుదలైన 'హరిహర వీరమల్లు' ట్రైలర్ వరకూ ఆయా చిత్రాలకు ఆయన వాయిస్ ప్లస్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా 'హరిహర వీరమల్లు' ట్రైలర్‌కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై పవన్ కల్యాణ్ సైతం అర్జున్‌పై ప్రశంసలు కురిపించారు. "డియర్ బ్రదర్ అర్జున్‌దాస్.. నీకు కృతజ్ఞతలు. నీ వాయిస్‌లో మ్యాజిక్, మెలోడీ ఉన్నాయి" అని కొనియాడారు. చెన్నై కుర్రాడు అర్జున్ దాస్ స్కూల్ రోజుల్లో డిబేట్లలో పాల్గొని.. తన బేస్ వాయిస్తో న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకున్నాడు. అప్పుడతని గొంతే అతనికి ప్లస్. కాకపోతే రాను రాను అదే సమస్య అయ్యింది. బొంగురు గొంతు అంటూ అవహేళనలు ఎదుర్కొన్నాడు. 'నీ వాయిస్ వింతగా ఉంది' అన్న అవమానాలూ భరించాడు. సినిమాల్లో అవకాశం కోసం దుబాయ్ ఉద్యోగం వదిలి ఫిట్‌నెస్ పెంచుకుని వచ్చి.. చెన్నైకి వచ్చి రేడియో జాకీ అవతారమెత్తాడు. నటుడిగా ప్రయత్నాలు మొదలు పెట్టినపుడు ఎంతోమంది దర్శకులనుంచి వాయిస్ కారణంగానే తిరస్కరణలు ఎదుర్కొన్నాడట. ఎట్టకేలకు 2012లో 'పెరుమాన్'తో ఎంట్రీ ఇచ్చాడు. అప్పటినుంచి సక్సెస్ రుచి చూడటానికి తొమ్మిదేళ్లు పట్టిందంటాడు. కోలీవుడ్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. 'ఖైదీ', 'మాస్టర్, 'విక్రమ్'లో భిన్నమైన పాత్రలు పోషించాడు. 'విక్రమ్' క్లైమాక్స్‌లో అర్జున్ దాస్ వాయిస్ ప్రేక్షకులకు కనెక్టైంది. తర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. వద్దన్న వాయిస్సే గుర్తింపు తెచ్చింది. తెలుగులో పలు చిత్రాలకు వాయిస్ ఓవర్ ఇచ్చారు. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ'లో కృష్ణుడి పాత్రకు గాత్రాన్నిచ్చాడు. పవన్ కల్యాణ్ నటిస్తోన్న 'ఓజీ' గ్లింప్స్‌కూ ఆయనే వాయిస్ ఓవర్ అందించారు. 'అలాంటోడు మళ్లీ తిరిగి వస్తున్నాడంటే..' అంటూ సినీ ప్రియులతో ఈలలు వేయించారు. 'ముఫాసా ది లయన్ కింగ్'కు సంబంధించి 'ముఫాసా' పాత్ర కు తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చాడు. అర్జున్ దాస్ సహాయ నటుడిగానే కాకుండా హీరో, విలన్ పాత్రలనూ పోషించాడు. ఈ ఏడాది విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించాడు. అజిత్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన ద్విపాత్రాభినయం పోషించారు. ఓ సన్నివేశంలో ప్రియా ప్రకాశ్ వారియర్ కలిసి 'తొట్టు తొట్టు' పాటకు స్టెప్పులేసి ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు ఈ సక్సెస్ ఐకాన్.

# బిగ్ స్క్రీన్‌పైకి మీర్జాపూర్



వెబ్ సిరీసుల్లో 'మీర్జాపూర్'కు ఉన్న ఇమేజ్ వేరు. యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో యూత్‌కుకిక్కిచ్చిన సిరీస్‌గా ప్రైమ్ వీడియోలో విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ సక్సెస్‌ఫుల్ సిరీస్‌నే సిల్వర్ స్క్రీన్‌మీదకు తెస్తున్నారు. తాజాగా నటుడు పంకజ్ త్రిపాఠి దీని గురించి మాట్లాడారు. 'మీర్జాపూర్ ది ఫిల్మ్' పేరుతో ఇది రెడీ అవుతోంది. కథలో ఎంతో కీలకమైన కాలీన్ భయ్యా పాత్రలో కనిపిస్తాను. ఇది ఎప్పుడు మీ ముందుకువస్తుందో కచ్చితంగా అయితే చెప్పలేను. కుటుంబంతో కలిసి వెకేషన్‌కు వెళ్లి తిరిగి వచ్చాను. 'మీర్జాపూర్' సినిమా గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఒకటి మాత్రం చెప్తా. మరో నెలలో దీని రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని నమ్ముతున్నాను" అన్నారు. 'మీర్జాపూర్'ను సృష్టించిన పునీత్ కృష్ణ దీనికి కథ అందించారు. గుర్మీత్‌సింగ్ దర్శకత్వం వహించనున్నారు. 2026లో విడుదల చేస్తామని నిర్మాత ఫర్హాన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.



# నచ్చితే.. ఏ పాత్రనైనా చేస్తా

విజిల్' తర్వాత.. మళ్లీ 'తమ్ముడు' కోసం ప్రత్యేకంగా సన్నద్ధమయ్యానంటోంది నటి వర్ష బొల్లమ్మ. నితిన్ హీరోగా నటించిన 'తమ్ముడు'లో వర్ష బొల్లమ్మ కథానాయిక. శ్రీరామ్ వేణు దర్శకుడిగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా వర్ష గురువారం హైదరాబాద్లో విలేకర్లతో ముచ్చటించారు. 'తమ్ముడు'లో చాలా మంది మహిళా నటులున్నా.. ఎంతమంది నటులున్నారనేది తాను పట్టించుకోనని, చేసే పాత్రలో నటించే అవకాశం ఉందా లేదా? ఆ పాత్రకి న్యాయం చేశానా లేదా? అనేదే చూస్తానంటోంది బొల్లమ్మ. చిత్ర అనే యువతిగా కనిపిస్తానని, అడవిలో చిత్రీకరణ ఉంటుందని, యాక్షన్ ఉంటుందని నిర్మాతలు ముందే చెప్పడంతో.. సవాళ్లకు సన్నద్ధమై రంగంలోకి దిగిపోయానంది. వర్ష ఏ పాత్రలో కనిపించిం దనేది ముఖ్యం కాదు, ఎంత బాగా నటించింద నేదే ముఖ్యం. వర్ష మంచి నటి, ఏ పాత్ర అయినా చేయగలదనే పేరు వస్తే చాలు నాకు. అందుకే హీరోయిన్ పాత్రా లేక, కీలక పాత్రా అని కాకుండా... నా దగ్గరకు వచ్చిన పాత్ర ఎంత నాణ్యంగా ఉందనేదే చూస్తా. ఆ విషయంలో నిత్యామేనన్ నాకు స్ఫూర్తి అంటోంది బొల్లమ్మ.

# నేనూ ఆసక్తిగా వున్నా..

దర్శకుడు రాజమౌళి తీర్చిదిద్దుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' ప్రాజెక్టులో ప్రియాంకచోప్రాది కీలక పాత్ర. ఈ ప్రాజెక్టుపై తాజాగా ప్రియాంక ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నేను చేస్తున్న ఇండియన్ చేస్తున్న ఇండియన్ పాజెక్ట్ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అన్నారు. పెళ్లి తరువాత హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక తాను ఇక్కడి సినిమాలను మిస్ అవుతున్నట్టు చెప్పారు. "నేను ఇండియాను, హిందీ సినిమాలను మిస్ అవుతున్నాను. ఈ ఏడాది ఓ భారతీయ సినిమాలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇండియన్ ఆడియన్స్ నాపై చూపే ప్రేమ ఎంతో విలువైనది. అది ఎల్లప్పుడూ ఇలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాను" అని చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'బొంబాయి' సినిమా గురించి ప్రియాంక మాట్లాడారు. "నేను ఎక్కువ సినిమాలు చూస్తూ పెరగలేదు. మా నాన్నకు సంగీతమంటే ఎంతో ఇష్టం. ఇంట్లో ఎప్పుడూ సంగీతం వినిపిస్తూనే ఉండేది. నాకు 13 ఏళ్లు ఉన్నప్పుడు ముంబయిలో ఓ థియేటర్‌లో 'బొంబాయి' చూశాను. నాకు ఊహ తెలిశాక చూసిన మొదటి సినిమా అదే. ఆ అనుభవాన్ని ఇప్పటికీ మర్చిపోలేను. నేటికీ ఆ సినిమా చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది" అని చెప్పారు.



# ఆర్మీ ఆఫీసర్‌గా..

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సర్ జమీన్'. డైరెక్ట్‌గా ఓటీటీలో విడుదల కానుంది. బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. జులై 25నుంచి జియో హాట్ స్టార్ వేదికగా ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో పృథ్వీరాజ్ ఆర్మీ ఆఫీసర్‌గా కనిపించగా.. ఆయన భార్య మీరా పాత్రలో కాజోల్ నటించారు. ఇబ్రహీం ఉగ్రవాదిగా కనిపించనున్నారు. కశ్మీర్ నేపథ్యంలో సాగిన చిత్రంలో దేశ రక్షణ కోసం ఆర్మీ ఆఫీసర్లు.. ఉగ్రవాదులపై ఎలాంటి పోరు చేశారు. వారు చేసిన సాహసాలేంటి? అనేది చూపించను న్నారు. ఈ సినిమాతో కాయోజ్ ఇరానీ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇవ్వనున్నారు.

